జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
శనివారం - 28 - డిసెంబర్ - 2024

## మన్మోహన్ సింగ్ కన్నుమూసింది

# ఈ ప్రమాదకర అనారోగ్య సమస్యతోనే

న్యూఢిల్లీ : భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ 92 ఏళ్ల వయసులో గురువారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. రాత్రి 9.51 గంటలకు ఆయన తుది శ్వాస విడిచారని ఢిల్లీ ఎయిమ్స్ వైద్యులు ప్రకటించారు. వయో సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం ఇంట్లో ఒక్కసారిగా స్పృహ తప్పారని, రాత్రి 8.06 గంటల సమయంలో కుటుంబ సభ్యులు హాస్పిటల్‌కు తీసుకొచ్చారని తెలిపారు. ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదని హెల్త్ బులిటెన్‌లో వైద్యులు వివరించారు.అయితే, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పలు వృద్ధాప్య సమస్యలతో పాటు ప్రమాదకరమైన శ్వాసకోశ వ్యాధితో బాధపడ్డారు. ఈ వ్యాధికి చికిత్స కోసం ఈ మధ్య ఆయన పలు హాస్పిటల్స్‌ను సందర్శించి చెకప్‌లు చేయించుకున్నారు. గురువారం కూడా శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురుకావడంతో అత్యంత క్రిటికల్ పరిస్థితిలో ఢిల్లీ ఎయిమ్స్‌లో ఆయనను చేర్పించారు. వైద్యులు ఎమర్జెన్సీ విభాగంలో చికిత్స అందించినప్పటికీ ప్రాణాలు దక్కలేదు.కాగా, శ్వాసకోశ వ్యాధి ఊపిరితిత్తులతో పాటు శ్వాస వ్యవస్థలో ఇతర భాగాలపై తీవ్రమైన దుష్ప్రభావం చూపుతుంది. ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తుంది. వాయు కాలుష్యం, ధూమపానం, ఇన్ఫెక్షన్లు ఈ వ్యాధికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి.

## బాబోయ్.. అల్పపీడనం ముప్పు వీడనే లేదు.. ఈ లోపే

మొదటి పేజి తరువాయి

1.5 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉన్న ఎగువ వాయు ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని వెల్లడించారు. నెల్లూరు, ప్రకాశం సహా దక్షిణ కోస్తా జిల్లాల్లో విస్తారంగా వర్షాలు.. అనంతపురం, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, సత్యసాయి, చిత్తూరు జిల్లాలతో సహా రాయలసీమలో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయని %×వీణ% అంచనా వేసింది. అల్పపీడన ప్రభావంతో కోస్తా తీరం వెంబడి గంటకు 65 కి.మీ. వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు అధికారులు. రానున్న రెండ్రోజులు రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటికే ప్రధాన పోర్టుల వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు.. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా రానున్న రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని %×వీణ% కోరింది. విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారిణి సుధావల్లి మీడియాతో మాట్లాడుతూ రానున్న రెండు రోజులు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నందున, అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలని ఆమె పౌరులను కోరారు. మరోవైపు తెలంగాణలోను శుక్రవారం, శనివారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని పలు చోట్ల చల్లని గాలులతోపాటు, వర్షాలు కురుస్తున్నాయి. దీని ప్రభావంతో ఐదు రోజుల పాటు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పటికే రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వర్షాలకు పలు చోట్ల వరి ధాన్యంతో పాటు ఇతర పంటలు తడిసిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. తూర్పు, ఆగ్నేయ దిశ నుంచి తెలంగాణా వైపు శీతల గాలులు వీస్తున్నాయని ఐఎండీ పేర్కొంది. దీంతో, చలి తీవ్రత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## కొరడాతో కొట్టుకున్న బీజేపీ రాష్ట్ర చీఫ్ అన్నామలై..

న్యూఢిల్లీ : తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై కొరడాతో కొట్టుకున్నారు. ఇటీవల అన్నా విశ్వవిద్యాలయంలో విద్యార్థినిపై లైంగిక వేధింపుల ఘటనపై డీఎంకే ప్రభుత్వ తీరుతీరును నిరసిస్తూ ఆయన ఇలా చేశారు. చొక్కా విప్పి కొరడాతో ఆరుసార్లు కొట్టుకున్నారు. శుక్రవారం ఉదయం తన నివాసం ముందు చేసిన ఈ వినూత్న నిరసన తాలూకు వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. మరోవైపు డీఎంకేను గద్దె దించే వరకు తాను చెప్పులు వేసుకోనంటూ అన్నామలై గురువారం నాడు మీడియా సమావేశంలో శపథం చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థినిపై లైంగిక వేధింపుల ఘటనపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో అన్నామలై మాట్లాడుతూ.. రాష్ట్రంలో పిల్లలు, స్త్రీలకు భద్రత లేదన్నారు. యువతిపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తి డీఎంకే వ్యక్తేనని ఆరోపించారు. అందుకే డీఎంకేను అధికారం నుంచి దించేవరకూ చెప్పులు కూడా వేసుకోనని శపథం చేశారు. అలాగే శుక్రవారం నుంచి 48 రోజుల పాటు నిరాహార దీక్ష చేస్తానన్నారు. తన ఇంటి ముందు ఆరు కొరడా దెబ్బలు కూడా కొట్టుకుంటానని పేర్కొన్నారు. చెప్పినట్టే ఇవాళ అన్నామలై కొరడాతో కొట్టుకున్నారు.

## విద్యుత్ ఛార్జీల పెంపుపై

## రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ధర్నాలు.. చంద్రబాబుపై పెద్దిరెడ్డి ఫైర్

అమరావతి : విద్యుత్ ఛార్జీల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలు, కార్యకర్తలు ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ప్రజలపై రూ. 15,485 కోట్ల భారం మోపారని వైసీపీ నేతలు మండిపడుతున్నారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లోని విద్యుత్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేపట్టారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరులో మాట్లాడుతూ... విద్యుత్ బిల్లుల బాదుడుతో ప్రజలను ప్రభుత్వం దోచుకుంటోందని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలను పెంచబోమని, వీలైతే తగ్గిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని... ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని అన్నారు. విద్యుత్ ఛార్జీలను తగ్గించకపోగా... రూ. 15,485 కోట్ల బాదుడుకి చంద్రబాబు శ్రీకారం చుట్టారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీలకు ఇస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కు కూడా మంగళం పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి ఉచిత విద్యుత్ ను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## దేశానికి దశదిశ చూపిన ప్రధాని.. ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ఆయనదే..!

మొదటి పేజి తరువాయి

ఒకటిగా దేశాన్ని నిలిపారు. ప్రధానిగా పదేళ్లు సేవలందించిన ఆయన దేశ చరిత్రలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానిగా పని చేసినప్పుడు ఆయనను మౌనమునిగా ప్రతిపక్షాలు విమర్శించేవి. మౌనంగా ఉంటూనే పదేళ్లపాటు దేశాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపించిన ఘనత ఆయనకే దక్కుతుంది. దేశాభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. దేశానికి సరికొత్త దశ, దిశ చూపిన ప్రధానిగా చరిత్రలో నిలిచిపోయారు. 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మొదటి పర్యాయంలోనే దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు, ఉపాధి హామీ పథకం ప్రారంభం వంటి ఎన్నో కీలక పరిణామాలు ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే చోటుచేసుకున్నాయి. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడింది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని తెలుసుకునే హక్కు సామాన్యులకు ఉండాలనే లక్ష్యంతో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారు. గ్రామీణ ప్రజలకు వ్యవసాయేతర ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో చారిత్రక ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టారు. ప్రతి పౌరుడికి ఒక విశిష్ట గుర్తింపు సంఖ్య ఉండాలని ఆధార్ వ్యవస్థను తీసుకొచ్చారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ చేపట్టారు. మన్మోహన్ సింగ్ పాలనాకాలంలోనే దేశంలో 3జీ, 4జీ సేవల ప్రారంభంతో మొబైల్ సాంకేతిక విప్లవం ఊపందుకుంది. ప్రైవేటు పాఠశాలల్లోనూ కొందరు పేద విద్యార్థులకు ఉచితంగా చదువుకునేలా నిబంధనలు రూపొందించింది. సామాన్యుడి చేతికి పాశుపత్రాస్త్రంలాంటి సమాచార హక్కును అందించింది. దేశంలో 3 కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత మన్మోహన్ ప్రభుత్వానికే దక్కుతుంది. మన్మోహన్ ప్రభుత్వంలో దేశంలో జరిగిన మార్పులను గుర్తించిన ప్రజలు 2009లో మరోసారి యూపీఏ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. 2009 మే 22న మన్మోహన్ సింగ్ రెండోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.ద

## బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి: కవిత



హైదరాబాద్ : బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలుపై గత ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయన్నారు. కానీ బీసీ రిజర్వేషన్ల పెంపుపై స్పష్టత లేకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఎలా? అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ చెప్పిందని గుర్తు చేశారు. బీసీల జనాభా ఎంతో తెలియకుండానే హామీ ఎలా ఇచ్చారని నిలదీశారు. జనాభాలో సగానికి పైగా బీసీలు ఉన్నారని, మరి 42 శాతం రిజర్వేషన్ ఇస్తే ఎలా? అన్నారు. బీసీ రిజర్వేషన్లను పెంచకుంటే ఎన్నికలు జరగనివ్వబోమని హెచ్చరించారు. మండల కేంద్రాలు, జిల్లాల్లో బీఆర్ఎస్, తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిరసనలు తెలుపుతామన్నారు. కనీసం ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు అయినా ఇవ్వకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ఊరుకునేది లేదన్నారు. లేదంటే బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చే వరకు ఆగాలన్నారు. బీసీ జనాభా ఎంతో వెల్లడించాకే ఎన్నికలపై ఆలోచన చేయాలని సూచించారు. బీసీలకు బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి మాట తప్పిందని విమర్శించారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత..

మొదటి పేజి తరువాయి



వృద్ధాప్య సంబంధిత కారణాలతో ఆయన్ని కుటుంబీకులు ఆస్పత్రిలో చేర్చగా.. చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. మన్మోహన్ సింగ్ మృతికి ప్రధాని మోదీతో సహా రాజకీయ ప్రముఖులందరూ నివాళులు అర్పించారు. భారతదేశానికి 14వ ప్రధానమంత్రిగా పని చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్.. దేశంలో ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా గుర్తింపు పొందారు. పీవీ నరసింహారావు కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ పని చేశారు. ఆ సమయంలో దేశంలో ఆర్థిక సంస్కరణలు అమలు చేయడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారు. ఇక 2004లో నాటి యూపీఏ ప్రభుత్వ హయాంలో మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా బాధ్యతలు చేట్టారు. దాదాపు దశాబ్దం పాటు ఆయన ఆ పదవిలో కొనసాగారు. మే 22, 2004న ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సింగ్.. మే 26, 2014 వరకు వరుసగా రెండు పర్యాయాలు ఆ పదవిలో బాధ్యతలు చేపట్టారు. మొత్తం 3,656 రోజుల పాటు కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ ప్రభుత్వానికి నాయకత్వం వహించి, అత్యధిక కాలం పనిచేసిన మూడో ప్రధానిగా నిలిచారు. సెప్టెంబర్ 26, 1932న పశ్చిమ పంజాబ్‌లోని గాహ్ గ్రామంలో(ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉంది) జన్మించిన మన్మోహన్ సింగ్.. చండీగఢ్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థిక శాస్త్రంలో మాస్టర్స్ చేశారు. అలాగే ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. సింగ్ ప్రభుత్వ సేవలో సుదీర్ఘమైన అనుభవం కలిగి ఉన్నారు. ఇందిరా గాంధీ హయాంలో 1971లో విదేశీ వాణిజ్య మంత్రిత్వ శాఖకు ఆర్థిక సలహాదారుగా బాధ్యతలు చేపట్టారు. 1972లో ఆర్థిక మంత్రిత్వ శాఖలో ముఖ్య ఆర్థిక సలహాదారుగా నియమితులయ్యారు. 1976 వరకు ఆ పదవిలో ఉన్నారు. 1976-1980 మధ్య మన్మోహన్ సింగ్ అనేక కీలక పదవులు చేపట్టారు. వీటిలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డైరెక్టర్‌గా, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ డైరెక్టర్‌గా, మనీలాలోని ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌లో భారతదేశానికి ప్రత్యామ్నాయ గవర్నర్, ఆల్టర్నేట్‌గా ఉన్నారు. ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌లో భారతదేశానికి గవర్నర్‌గా.. అలాగే ఆర్థిక మంత్రిత్వ శాఖలో ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శిగా.. అటామిక్ ఎనర్జీ కమిషన్, స్పేస్ కమిషన్ రెండింటిలోనూ సభ్యుడు(ఫైనాన్స్) గా కూడా పదవులు చేపట్టారు మన్మోహన్ సింగ్.

## నిజాయితీ, నిరాడంబర, సరళతకు ప్రతిబింబం.. మన్మోహన్ సింగ్‌ను గుర్తు చేసుకున్న ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని ప్రధాని మోదీ అన్నారు. ఒక వ్యక్తి లేమిని అధిగమించి, పోరాడి విజయాన్ని ఎలా సాధించవచ్చో డాక్టర్ మన్మోహన్ సింగ్ జీవితం ఎల్లప్పుడూ పాఠాన్ని నేర్పుతుందని ప్రధాని మోదీ అన్నారు. ఆ దేశ విభజన కాలంలో ఎన్నో నష్టాలను చవిచూసి భారత్‌కు వచ్చి, ఇక్కడి జీవితంలోని ప్రతి రంగంలోనూ విజయాలు సాధించడం మాములు విషయం కాదన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ జీవితం ఆయన నిజాయితీకి, సరళతకు అద్దం పడుతుందని అన్నారు. ఆయన ఎంపీగా పేరు తెచ్చుకున్నారని తెలిపారు. దేశాభివృద్ధిలో డా. మన్మోహన్ సింగ్ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు ప్రధాని మోదీ. ఈ మేరకు వీడియో సందేశాన్ని విడుదల చేశారు. వీడియో చూడండి.. ఒక ఉన్నతమైన వ్యక్తిగా, ఆర్థికవేత్తగా, సంస్కరణల పట్ల అంకితభావంతో ఉన్న నాయకుడిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారని ప్రధాని మోదీ అన్నారు. ఆర్థికవేత్తగా భారత ప్రభుత్వానికి వివిధ స్థాయిల్లో సేవలందించారు. అతను సవాలు సమయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాత్రను పోషించారు. మాజీ ప్రధాని భారతరత్న నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఆర్థిక సంక్షోభం చుట్టుముట్టిన కొత్త ఆర్థిక వ్యవస్థకు బాటలు వేశారని ప్రధాని మోదీ అన్నారు. ప్రధానిగా దేశాభివృద్ధికి, ప్రగతికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాల నుంచి ఎదిగిన డాక్టర్ మన్మోహన్ ప్రతి వ్యక్తితో ఎప్పుడూ టచ్ లో ఉండేవారని ప్రధాని మోదీ అన్నారు. అందరికీ సులభంగా అందుబాటులో ఉండేవారన్నారు. గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు జాతీయ, అంతర్జాతీయ అంశాలపై మన్మోహన్ సింగ్‌తో ఓపెన్ మైండ్‌తో చర్చించానని మోదీ తెలిపారు. ఢిల్లీకి వచ్చిన తర్వాత అప్పుడప్పుడు ఆయనతో మాట్లాడటం, కలిసేవాళ్ళం. అతని పుట్టినరోజు అయినప్పుడు అతనితో మాట్లాడానని మోదీ గుర్తు చేసుకున్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రజల పట్ల, దేశాభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను ఎప్పుడూ గౌరవంగానే చూస్తానని ప్రధాన మంత్రి అన్నారు. అతని జీవితం అతని నిజాయితీ, సరళతకు ప్రతిబింబం. ఆయన అసాధారణ పార్లమెంటేరియన్. అతని వినయం, సౌమ్యత, తెలివితేటలు అతని పార్లమెంటరీ జీవితానికి ముఖ్య లక్షణంగా మారాయన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో రాజ్యసభలో తన పదవీకాలం ముగిసినప్పుడు నాకు గుర్తుందని మోదీ అన్నారు. ఎంపీగా ఆయన అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. సెషన్ సమయంలో, అతను ముఖ్యమైన సందర్భాలలో వీల్ చైర్‌లో వచ్చి తన పార్లమెంటరీ విధులను నిర్వర్తించేవారు. ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన సంస్థల నుండి విద్యను పొందినప్పటికీ, ప్రభుత్వంలో అనేక ఉన్నత పదవులను కలిగి ఉన్నప్పటికీ, అతను తన నిరాడంబరమైన నేపథ్యం విలువలను ఎప్పుడూ మరచిపోలేనిదన్నారు ప్రధాని మోదీ.

## మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులర్పించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులర్పించారు. ఈరోజు ఢిల్లీకి చేరుకున్న ఆయన నేరుగా మన్మోహన్ నివాసానికి చేరుకున్నారు. మన్మోహన్ పార్థివదేహం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రేవంత్ రెడ్డి ఈరోజే హైదరాబాద్ తిరుగు ప్రయాణం కానున్నారు. మన్మోహన్ సింగ్ నిన్న రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన పార్థివ దేహానికి రాష్ట్రపతి, ప్రధాని, కేంద్రమంత్రులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు నివాళులర్పిస్తున్నారు. ఢిల్లీ సీఎం అతిశీ, మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించారు.ద

## ఢిల్లీలో మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఏపీ సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు కేశినేని చిన్ని, డాక్టర్ బైరెడ్డి శబరి కూడా మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించారు. అనంతరం, మన్మోహన్ కుటుంబ సభ్యులను చంద్రబాబు పరామర్శించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. దేశానికి మన్మోహన్ అవిశ్రాంతంగా సేవలందించారని, ఆయన మరణం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. మన్మోహన్ తన సుదీర్ఘ ప్రస్థానంలో అనేక ఉన్నత పదవులు చేపట్టారని, ఆయా పదవులను సమర్థవంతంగా నిర్వర్తించారని కీర్తించారు. దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని చంద్రబాబు కొనియాడారు. ఉపాధి హామీ, ఆధార్, ఆర్టీఐ, విద్యా హక్కు చట్టం తీసుకువచ్చారని వెల్లడించారు.

### ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో కీలక పరిణామం...

## కేటీఆర్ అరెస్టుపై కోర్టు కీలక ఆదేశాలు!

మొదటి పేజి తరువాయి




తెలంగాణ హైకోర్టు మరో రోజు పాటు పొడిగించింది. ఫార్ములా- ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై శుక్రవారం నాడు తెలంగాణ హైకోర్టు విచారించింది. ఈ నెల 21న కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్ పై డిసెంబరు 30 వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని ఏసీబీని ఇంతకుముందు ఆదేశించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది. దీంతో ఇవాళ ఈ పిటిషన్ ను విచారించిన కోర్టు ఈ నెల 31 వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది.

కౌంటర్ దాఖలు చేసిన ఏసీబీ

ఈ కేసులో హైకోర్టులో ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. కేటీఆర్ ను అరెస్ట్ చేయవద్దని ఇచ్చిన ఆదేశాలను ఎత్తివేయాలని కోరుతూ మరో పిటిషన్ ను వేశారు. ఈ పిటిషన్ పై విచారణను కోర్టు డిసెంబర్ 31కి వాయిదా వేసింది. ఈ కేసులో కేటీఆర్ ను విచారించాలని ఏసీబీ కోరుతోంది. ఈ దశలో ఆయనకు బెయిల్ మంజూరు చేసినా, ఆయనకు ఎలాంటి రిలీఫ్ ఇచ్చినా విచారణకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందని ఆ పిటిషన్ లో ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. ఈ కారణంతో కేటీఆర్ ను అరెస్ట్ చేయవద్దనే ఆదేశాలను ఎత్తివేయాలని కోరారు.

# దేశం గొప్ప భూమిపుత్రున్ని కోల్పోయింది: సీఎం రేవంత్

మొదటి పేజి తరువాయి

ప్రఖ్యాత ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, భారతదేశ పురోగతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఆయన మరణం దేశానికి తీరని లోటని పేర్కొన్నా రు. దేశానికి మన్మోహన్ చేసిన కృషి, అభివృద్ధిలో ఆయన పాత్ర ఎప్పటికీ గుర్తుండి పోతుందన్నారు.

**ఉద్యమాన్ని అర్థం చేసుకున్నారు: కేసీఆర్**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రశేఖర్‌రావు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు. 'పీవీ మనసు గెలిచిన మన్మోహన్ సింగ్ అనేక ఉన్నత శిఖరాలకు చేరుకున్న భరతమాత ముద్దుబిడ్డ. భారత ప్రధానిగా మన్మోహన్ హయాంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగడం చారిత్రక సందర్భం. తెలంగాణ ఉద్యమాన్ని, ప్రజల మనోభావాలను అర్థం చేసుకుని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మన్మోహన్ సింగ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి'అని కేసీఆర్ పేర్కొన్నారు.

**మన్మోహన్ పాత్రను దేశం మర్చిపోదు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

మన్మోహన్ సింగ్ మృతి పట్ల కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర సంతాపాన్ని తెలిపారు. 'ఆర్బీఐ గవర్నర్ గా, ప్రణాళికా సంఘంలో కీలక బాధ్యతల్లో, యూ జీసీ చైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక శాఖమంత్రిగా మన్మోహన్ దేశానికి వన్నెతీసుకొచ్చారు. పీవీ ప్రధానిగా ఉన్నప్పుడు, దేశ ఆర్థిక మంత్రిగా దేశంలో సంస్కరణలు తీసుకురావడంలో మన్మోహన్ పోషించిన పా త్రను దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. ఆయన మరణం దేశానికి తీరని లోటు'అని పేర్కొన్నారు.

**ఆధునిక భారత నిశ్శబ్ద నిర్మాత : కేటీఆర్**

'ఆధునిక భారత నిశ్శబ్ద నిర్మాత, దూర దృష్టి గల నేత, మేధావి, అద్భుతమైన మానవతావాది మన్మోహన్ సింగ్. చరిత్ర పుటల్లో వారి కీర్తి ఎల్లప్పుడూ అజరామరంగా నిలిచిపోతుంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులు, మిత్రులకు నా ప్రగాఢ సానుభూతి'



**దేశ ప్రగతిలో కీలక భూమిక: అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్**

గొప్ప ఆర్థికవేత్త అయిన మన్మోహన్ సింగ్ మొదట పీవీ నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థికశాఖ మంత్రిగా సంస్కరణలను అమలుచేసి దేశం అభివృద్ధి పథంలో నడవడానికి పునాదులు వేశారు. 2004 నుంచి 2014 వరకు భారతదేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ భారతదేశ ప్రగతికి తోడ్పడ్డారు. పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు. మన్మోహన్ సింగ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి.

పలువురు నేతల సంతాపం

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు సంతాపాన్ని తెలియజేశారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ చిన్నారెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటు



రేపల్లె డిసెంబర్ 27 జనం రిపోర్టర్ : మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారి మృతి భారతదేశానికి, భారత ఆర్థిక వ్యవస్థకు తీరనిలోటు అని మాజీ పిసిసి ప్రధాన కార్యదర్శి మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు సంతాపన్ని తెలిపారు మన్మోహన్ సింగ్ గారి మరణవార్త దిగ్ బ్రాంతి గురించేసిందని వారి ఆత్మ కు శాంతి కలగాలని దేవుడ్ని వేడుకున్నామాన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1991 లో పీవీ గారి ప్రభుత్వనా ఆర్థిక మంత్రిగా అనేక ఆర్థిక సంస్కరణలు ఆయన నెత్రుత్వనా రావడం వలనే నేడు దేశ ఆర్థిక పరిస్థితి నిలకడగా ముందుకు సాగుతుందనిఅన్నారు 2004 లో దేశ ప్రధాని గా ఉపాధి హామీ పథకం సమాచార హక్కు చట్టం విద్య హక్కు చట్టం తీసుకు రావడంతోపాటు 2008 లో అగ్ర రాజ్యాలు ఆర్థిక సంక్షోభలు ఎదురుకున్న తన దూర దృష్టి ఆర్థిక చాణిక్య లతో దేశాన్ని ముందు నడిపిన దీశాలి మన్మోహన్ సింగ్ అని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ కీ వారీ సేవలు అజరామరం గా చరిత్ర పూటల్లో ఉంటారని పేర్కొన్నారు

## కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి



రేపల్లె డిసెంబర్ 27 జనం రిపోర్టర్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు మాసాలు కాకుండానే కరెంట్ చార్జీలు విపరీతంగా పెంచ్చి ప్రజలపై పెను భారాన్ని మోపటం మూలంగా రాష్ట్ర వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆజ్ఞాపన మేరకు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన "కరెంట్ బిల్లుపై పోరుబాట కార్యక్రమం"లో భాగంగా బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ ఈవూరు గణేష్ గారి నేతృత్వంలో శుక్రవారం నాడు రేపల్లె మున్సిపాలిటీ పరిధిలోని ఇసుకపల్లిలో ఉన్న విద్యుత్ ఏ.డి సురేష్ బాబు కార్యాలయం వద్ద వినూత్న నిరసన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి, తదనంతరం కూటమి ప్రభుత్వం ప్రజలపై అమాంతంగా పెంచిన విద్యుత్ చార్జీలను వెనక్కు తీసుకొని , రాష్ట్ర ప్రజలను సజావుగా బ్రతికనివ్వండంటూ డిమాండ్ తో కూడిన మెమొరాండం ను అందచేయటం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఈవూరు గణేష్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆనాడు ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ ఒక్కసారి వాగ్దానం ఇస్తే మాటమీద నిలబడే తత్వమున్న పార్టీ అని, గొంతులో ఊపిరి ఉన్నంత కాలం ఎట్టి పరిస్థితుల్లో కరెంట్ చార్జీలు పెంచ్చబోమని అనటంతో పాటు స్మార్ట్ మీటర్ల జోలికి పోబోమని కల్లబొల్లి మాటలతో గొంతు చించుకుని మాట్లాడిన చంద్రబాబు నాడు అంద లంమెక్కిన తరుణం నుంచి ప్రజలకు నమ్మబలికిన మాటలను మోసపూరితంగా వ్యవహరిస్తూ చరిత్రలో ఎవరూ ఊహించని రీతిలో కరెంట్ చార్జీలను పెంచి ప్రజల జీవితాలను బజారుకీడ్చాడని కూటమి ప్రభుత్వం డాక్టర్ గణేష్ నిప్పులు చెరిగారు. ఈ బహోత్తర కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ జి ప్రశాంత్ కుమార్ వైసీపీ నాయకులు చిమట బాలాజీ చిత్రాల ఓబేదు షేక్ అబ్దుల్ కుద్దూస్ పట్టు శ్రీనివాసరావు బొర్రా శ్రీనివాసరావు శ్రేయోభిలాషులు, అభిమానులు, కార్యకర్తలు మరియు మహిళలు విరివిగా కుటుంబ సభ్యులవలే పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటు



రేపల్లె డిసెంబర్ 27 జనం రిపోర్టర్: గౌరవనీయులైన భారత మాజీ ప్రధాన మంత్రి, ప్రఖ్యాత ఆర్థిక వేత, డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతాప సభ మున్సిపల్ కార్యాలయము నందు మేనేజర్ అధ్యక్షతన టి పి ఓ శ్రీలక్ష్మీ , ఆర్ ఓ రత్నంజాలి ఏ ఈ రోహిణి , ఎస్ ఐ రామచంద్ర రావు , రోశయ్య, బుల్లియ్య ,ఖాదర్ వలీ సర్వేయర్ , మోహన కృష్ణ, కె శ్రీనివాసరావు, జీవీ శ్రీనివాసరావు మున్సిపల్ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు...

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాల పై కెరియర్ తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ





ఆత్మకూరు వనపర్తి డిసెంబర్ 27 జనం రిపోర్టర్: ఆత్మకూరు మండల పరిధిలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలల విశ్వభారతి హై స్కూల్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ ఎఫ్ ఐ వనపర్తి జిల్లా అధ్యక్షులు కె రాఘవ డిమాండ్ చేశారు. టెన్త్ క్లాస్ విద్యార్థులుకు ప్రభుత్వం శుక్రవారం హాలిడే ప్రకటించిన దాని పాటించకుండా అదేవిధంగా కొన్ని రోజుల నుంచి ఆదివారం సెలవు ఉండగా దాని అనేది చూడకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశా నడుపుతున్నారని అన్నారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు కూడా అదో విధంగా నడుస్తున్నాయని అన్నారు. మార్కులు సాధించే మర బొమ్మల పాఠశాల యజమాన్యం విద్యార్థులను తయారుచేస్తుందని ఆయన ఆరోపించారు. పండుగ సెలవులైన కానీ ఆదివారం కానీ విశ్రాంతి లేకుండా పాఠశాల గ్రేడ్లు పెరగాలని విద్యార్థులకు మానసికంగా కంగాదీస్తూ వారికి క్లాసులు నిర్వహించడం ఏమిటని ప్రశ్నించాడు పాఠశాలలో విద్యార్థులు క్లాసులకు అటెండ్ అయ్యారని విద్యార్థు ల మానసిక పరిస్థితులను ఆలోచించకుండా కేవలం తమ పాఠశాలను పేరు రావాలని ఒక దుర్దరపు ఆలోచనలతో క్లాసులు బోధిస్తున్నారని మొండి పడ్డారు వెంటనే ప్రైవేట్ పాఠశాల విశ్వ భారతి హై స్కూల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రాకేష్, శ్రీకాంత్ భాను ప్రణయ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం
## భారత దేశానికి తీరని లోటు



అమరచింత వనపర్తి డిసెంబర్ 27 జనం రిపోర్టర్: దేశంలో ఆధార్ కార్డుల ప్రక్రియ,100రోజుల ఉపాధి హామీ పథకాన్ని, సమాచార హక్కు చట్టాన్ని ప్రవేశపెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ దే అని కాంగ్రెస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కేజీ మహేందర్ రెడ్డి అరుణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జయప్రకాష్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హన్మంతు నాయక్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు హరీష్ నాయక్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తౌఫిక్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ తిరుమలేష్, 9వ వార్డు కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి ,కిసాన్ సెల్ అధ్యక్షుడు లక్ష్మి కాంత్ రెడ్డి , సైమన్ బాలరాజు , మహేందర్, ఆంజనేయులు, అక్బర్ , రాకేష్ గౌడ్, శివ, దిన్ కుమార్ సాదిక్ అల్తాఫ్ ఫారుక్, రవి ద లాల్ , వంశి , ఎస్ కే భరత్ , తాండ ఉపాధ్యక్షులు గోవింద నాయక్ సోమల నాయక్ కృష్ణా నాయక్ పాండు నాయక్ సిత్య నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బార్లను తలపిస్తున్న వైన్ షాపులు

రేపల్లె డిసెంబర్ 27 జనం రిపోర్టర్: ఒకపక్క సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వైన్ షాపులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించాలని చెపినప్పటికీ అధికారులు మాత్రం చూసి చూడనట్లు ఉంటున్న దృశ్యం . వైన్ షాప్ లోనే గ్లాసు వాటర్ ప్యాకెట్లు అమ్ముతున్న దృశ్యం.. అధికారులు కనీసం కన్నెత్తి చూడని వైనం. ఎక్సైజ్ అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు ముట్టాయని అందుకే ఈ విధంగా నిర్వహిస్తున్నారని పట్టణ ప్రజలు గుసగుసలు... ఎక్సేంజ్ పోలీస్ స్టేషన్కు కూతవీడు దూరంలో ఉన్న వైన్ షాపులో ఈ విధంగా ఉంటే రేపల్లె సీఐ పరిధిలో ఉన్న 12 షాపులు ఇంకా ఏ విధంగా ఉంటాయో వర్ణనాతీతం ఇప్పటికైనా పై స్థాయి అధికారులు స్పందించి ఇటువంటి కార్యక్రమాలను అరికట్టాలని పట్టణ ప్రజలు వాపోతున్నారు... వైన్ షాపులకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక కమిటీని వేసి రాష్ట్రం మొత్తం ఇటువంటి పరిణామాలు జరగకుండా ఎక్సేంజ్ అధికారులపై ఒక ప్రత్యేక నిఘా కమిటీని వేస్తే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు... ఈ విధంగా వేయటం వల్ల గ్రామాలలో బెల్ట్ షాపులు పట్టణాలలో ఇటువంటి కార్యక్రమాలు జరక్కుండా ఉంటాయని వాపోతున్నారు.

## పొన్నూరులో విద్యుత్తు చార్జీలపై వైసిపి పోరుబాట



పొన్నూరు డిసెంబర్ 27. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు శుక్రవార0 పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ ప్రదర్శన చేశారు. ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలు చేసి అనంతరం విద్యుత్ సబ్ స్టేషన్ లో విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. విద్యుత్ చార్జీలు తగ్గించే వరకు పోరుబాట ఆగదని సమన్వయకర్త అంబటి మురళి కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవనం పద్మలీలతో పాటు ఏం సి చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ బొనిగల వేణు ప్రసాద్, మైనార్టీ సెల్ నాయకుడు షేక్ నాజర్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం
## దేశానికి తీరని లోటు



జనం రిపోర్టర్. వెల్గటూర్ డిసెంబర్ 27: మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ గారి మృతికి సంతాపంగా వెల్గటూరు మండల కేంద్రంలో అంబేద్కరు విగ్రహం వద్ద శుక్రవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటనీ,దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి మన్మోహన్ గారని,ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనత వారికే దక్కుతుందని,ఎటువంటివివాదాలు లేకుండా 10 సంవత్సరాలు ప్రధానిగా పనిచేసి వివాహ రహితుడగా పేరు పొందారని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాట కూడా శ్రీమతి సోనియా గాంధీ గారు,మరియు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గారి సారథ్యంలోనే సాధ్యం కావడం జరిగిందనీ,కేంద్ర మంత్రిగా వారు చేసిన సేవలు దేశం ఎన్నటికీ మార్చిపోదని,సోనియా గాంధీ గారికి ప్రధానిగా అవకాశం వచ్చినప్పటికి మన్మోహన్ సింగ్ గారు ఆర్థిక మంత్రిగా తీసుకు వచ్చిన ఆర్థిక సంస్కరణల దృష్ట్యా ప్రధాని పదవిని వారికి ఇవ్వడం జరిగిందని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. వారి వెంట మండల మాజీ సర్పంచ్ మేరుగు మురళి గౌడ్ మాజీ ఎంపీటీసీ రంగు తిరుపతి మండల బీసీ సెల్ అధ్యక్షులు ఉదయ్ గౌడ్ యూత్ అధ్యక్షులు పూదరి రమేష్ సోషల్ మీడియా ఇన్చార్జి గుమ్ముల వెంకటేసు మాజీ జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్రావ్ మండల %ంఎ% సెల్ ఉప అధ్యక్షులు దవుల శశి మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ పోలోజు శ్రీనివాస్ సప్ప లింగయ్య దూడ రవి గ్రామ శాఖ అధ్యక్షులు దుంపట సత్యం జనర్ధన్ నల్ల తిరుపతి కస శ్రీనివాస్ నాయకులు నర్సయ్య తిరుమల్ అజయ్ వేణు సంతోష్ పవన్ మహేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వైసిపి పోరుబాటను అడ్డుకున్న పోలీసులు.





పొన్నూరు డిసెంబర్ 27. జనం రిపోర్టర్: విద్యుత్ చార్జీలపై నిరసన పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైయస్సార్ పార్టీ శ్రేణులపై పొన్నూరు పట్టణంలో పోలీసులు అత్యుత్సాహం చూపించారు. విద్యుత్ సబ్స్టేషన్ ముందు బారికెట్లు ఏర్పాటు చేసి వైసిపి శ్రేణులను అడ్డుకున్నారు. వైసిపి సమన్వయకర్త అంబటి మురళి జోక్యం చేసుకొని పోలీసులతో వారించారు. సీఐ కిరణ్ కుమార్ నిబంధనల ప్రకారం పరిమిత మందిని పంపిస్తామని అనంతరం కొందరిని మాత్రమే అనుమతించారు. ఈ నేపథ్యంలో వైసీపీ శ్రేణులు ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలు పెద్ద పెట్టున చేశారు.

## నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో కోటయ్య గారి సహకారంతో మానసిక దివ్యాంగురాలికి సరుకులు పంపిణీ



డిసెంబర్ 27 పొదిలి జనం రిపోర్టర్: ఒక్కొక్కసారి మనం చేసే చిన్న సహాయం కూడా కష్టం లో ఉన్న కుటుంబానికి చేదోడుగా మారుతుంది.. మనం నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి లో చేసే ప్రయత్నం కూడా అటువంటిదే . ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కొన్ని కుటుంబాలకు ప్రతి నెలా కనీసం బోజనానికి ఇబ్బంది పడకుండా చూద్దాం అనే ఆలోచనకు. మీరు అందరూ అందిస్తున్న సహకారానికి ప్రత్యేక అభినందనలు మీ అందరి సహకారంతో సమితి తరపున అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నాము ఈ కార్యక్రమాలు చూసి అద్దంకికి చెందిన శ్రీ కోటయ్య గారు ప్రతినెల ఒక్కరికైనా సరుకులు పంపిణీ ఇస్తామని తెలియజేయడం జరిగింది ఈ సరుకులను సమితి నిర్వాహకులు బాగా వెనుకబడి ఉన్న కుటుంబాలని పరిశీలించి ఈరోజు ఈ డిసెంబర్ నెలలో కూడా సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు చేతులమీదుగా పొదిలి బుగసలం ట్యాంకి పక్కన నివసిస్తున్న ప్రమీల అనే పాపకి అందివడం జరిగింది తను మానసిక దివ్యాంగురాలు వారి కుటుంబము చాలా వెనుకబడి ఉంది ఈ సరుకులు పంపిణీ అందుకున్న మానసిక దివ్యాంగురాలి నాన్నగారు కోటయ్య గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. సామాజిక బాధ్యతతో ప్రతి నెల ఒక్కరికైనా తినడానికి తిండి లేని నిరుపేదలకు సరుకులు పంపిణీ ఇవ్వడానికి ముందుకు వచ్చిన కోటయ్య గారికి నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి కుటుంబ సభ్యుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు ఒక్కొక్కసారి మనం చేసే చిన్న సహాయం కూడా కష్టం లో ఉన్న కుటుంబానికి చేతోడుగా మారుతుంది.. మనం నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి లో చేసే ప్రయత్నం కూడా అటువంటిదే . ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కొన్ని కుటుంబాలకు ప్రతి నెలా కనీసం బోజనానికి ఇబ్బంది పడకుండా చూద్దాం అనే ఆలోచనకు. మీరు అందరూ అందిస్తున్న సహకారానికి ప్రత్యేక అభినందనలు . మీ అందరి సహకారంతో సమితి తరపున అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నాము ఈ కార్యక్రమాలు చూసి అద్దంకికి చెందిన శ్రీ కోటయ్య గారు ప్రతినెల ఒక్కరికైనా సరుకులు పంపిణీ ఇస్తామని తెలియజేయడం జరిగింది ఈ సరుకులను సమితి నిర్వాహకులు బాగా వెనుకబడి ఉన్న కుటుంబాలని పరిశీలించి ఈరోజు ఈ డిసెంబర్ నెలలో కూడా సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు చేతులమీదుగా పొదిలి బుగసలం ట్యాంకి పక్కన నివసిస్తున్న ప్రమీల అనే పాపకి అందివడం జరిగింది తను మానసిక దివ్యాంగురాలు వారి కుటుంబము చాలా వెనుకబడి ఉంది ఈ సరుకులు పంపిణీ అందుకున్న మానసిక దివ్యాంగురాలి నాన్నగారు కోటయ్య గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. చిన్న సందర్భంగా నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి ఫౌండర్ నరసింహారావు మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో ప్రతి నెల ఒక్కరికైనా తినడానికి తిండి లేని నిరుపేదలకు సరుకులు పంపిణీ ఇవ్వడానికి ముందుకు వచ్చిన కోటయ్య గారికి నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి కుటుంబ సభ్యుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

# విద్యుత్ షాక్ కు పోటెత్తిన జనం..

**కరెంటు చార్జీల పెంపును ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి**

**భారీ ర్యాలీతో నిరసన...తరలివచ్చిన వైఎస్ఆర్సిపి శ్రేణులు.**

**ఇచ్చిన హామీలు నెరవేర్చలేని కూటమి ప్రభుత్వం**

**అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి..**



నార్పల సింగనమల /డిసెంబర్ 27(జనం రిపోర్టర్): విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి ఇప్పుడు అడ్డగోలుగా ప్రజలమీద భారం మోపిన కూటమి ప్రభుత్వం తీరును నిరసిస్తూ అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. శింగనమల మండల కేంద్రంలో వైయస్సార్ విగ్రహం దగ్గర నుంచి కరెంట్ ఆఫీస్ వరకు నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘాల నేతలతో కలిసి ఆలూరు సాంబ శివారెడ్డి కరెంటు చార్జీల పెంపును ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేయని హామీలపై నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఆలూరు సాంబ శివారెడ్డి మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో అధికారం చేపట్టి కరెంటు చార్జీల పెంపుతో ప్రజలకు మోసం చేస్తున్న ఈ కూటమి ప్రభుత్వం తక్షణమే గృహ వినియోగదారులపై మోపిన కరెంటు చార్జీల బాదుడు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా చార్జీల పెంపుని రద్దు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కొనసాగించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరెంటు చార్జీల పెంపును ఉపసంహరించుకునే వరకు వైఎస్ఆర్సిపి పోరాటం ఆగదని తెలిపారు. ఆనాడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు జగనన్న పై అనేక తప్పుడు ప్రచారాలు చేశారన్నారు. మోసపూరిత హామీలతో అధికారాన్ని చేపట్టి ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించకుండా చుక్కలు చూపుతున్నారన్నారు. జగనన్న అధికారంలో ఉన్న రోజుల్లో ఏదో రూపంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఎలాంటి పథకాలు లేకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. సమన్వయకర్త వీరాంజనేయులు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు అధికారం కోసం అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం చేపట్టారని కరెంటు చార్జీలు వెంటనే వెనక్కి తీసుకొని ప్రజలపై మోపిన భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి విద్యుత్ ఏ.ఈ విజయ్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అనుబంధ సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.





## రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి**

**గ్రామస్థాయిలో భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ గ్రామ సభలు - ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి**

**ప్రజల ఆస్తుల రక్షణే ధ్యేయంగా రెవిన్యూ సదస్సులు??**

**స్మశాన వాటిక కోసం బ్రిడ్జి రోడ్ నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే గారికి వినతిపత్రం అందజేసిన దాంపురం గ్రామస్తులు**



/డిసెంబర్ 27(జనం రిపోర్టర్): రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు డిసెంబర్ 6 2024 నుండి జనవరి 8 2025 వరకు సమావేశాలు నిర్వహించనున్నట్లు ఎస్.కోట మండలం వెంకటరమణపేట పంచాయతీ దాంపురం గ్రామంలో నిర్వహించిన గ్రామ రెవిన్యూ సదస్సులో గౌ"శ్రీమతి శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి తెలిపారు.... గ్రామస్థాయిలో భూమి తగాదాలు, రీ సర్వే అవకతవకలను పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామంలో రోజుకు ఒకసారి సమావేశాలు జరుగుతాయి. చిన్న గ్రామాల్లో ఒక పూట, పెద్ద గ్రామాల్లో రోజంతా ఈ సభలు నిర్వహించబడతాయి. తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ %ఎ=ా%, మండల సర్వేయర్ వంటి అధికారులు సమావేశాల్లో పాల్గొంటారు. అవసరమైతే ఇతర శాఖల అధికారులను కూడా పిలుస్తారు. ప్రతి మండలానికి డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షణాధికారిగా వ్యవహరిస్తారన్నారు. గత ప్రభుత్వంలో భూముల అక్రమాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఈ సభల ద్వారా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యల డాక్యుమెంట్లు, ధరఖాస్తులు తీసుకురావాలని, రశీదు ఇవ్వబడుతుందని చెప్పారు. 45 రోజుల్లో సమస్యల పరిష్కారం ఉంటుందని స్పష్టం చేశారు. సభల అనంతరం రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణ టీం ఏర్పాటుచేసి సమస్యల పరిష్కారం పరిశీలించి నివేదిక అందజేస్తుందని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కరించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల మండల పార్టీ అధ్యక్షులు జీ.ఎస్ నాయుడు,ప్రధాన కార్యదర్శి జుత్తాడ రామ సత్యం,మాజీ ఎంపీటీసీ కనిశెట్టి ఈశ్వరరావు,జనసేన నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు,దాంపురం గ్రామ పెద్దలు,ప్రజలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల వెంటనే పరిష్కరించాలి

సిఐటియు నాయకులు పిసి కేశవరావు



(కనిగిరి డిసెంబర్ 27 జనం రిపోర్టర్ ): మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలంటూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కనిగిరి పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు . అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు పీసీ కేశవరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన 16 రోజుల సమ్మె కాలానికి మున్సిపల్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కనిగిరి మున్సిపాలిటీలో 60 వేలకు పైగా జనాభా 20 వార్డులు ఉండగా 68 మంది కార్మికులు ఎలా సేవలు అందిస్తారని అధికారులను ఆయన ప్రశ్నించారు..కరోనాకాలంలో పనిచేసిన వారికి వేతనాలు చెల్లించాలని, వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సిహెచ్ ప్రసాద్, ఓబయ్య, లక్ష్మయ్య ,రవి, ఆనంద్ ,ఎలీషా ,రవణమ్మ, అంకమ్మ, రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన వైకాపా నాయకులు



మడకశిర డిసెంబర్ 27 జనం రిపోర్టర్ : మడకశిర మండల పరిధిలోని ఆర్ అనంతపురం లోని ఎంపిటిసి సభ్యురాలు కుమార్తె శివమణి (22)అనారోగ్యంతో మృతి చెందడంతో మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఈరలక్కప్ప, జడ్పిటిసిలు, అనంతరాజు, అమరాపురం సారక్క నరసింహమూర్తి, మడకశిర ఎంపీపీ కవిత సత్యనారాయణ, రాష్ట్ర ఎస్సి సెల్ కార్యవర్గ సభ్యులు హనుమంతరాయప్ప,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మంజునాథ్, సర్పంచ్ శివగంగ,మండల కన్వీనర్లు నరసింహారెడ్డి, జె సిఎస్ కన్వీనర్ నాగేంద్ర, గౌడనహళ్ళి మాళేగౌడ్, నరసింహ,వైకాపా ముఖ్య నాయకులు తదితరులుపాల్గొన్నారు

# దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయింది

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులర్పించిన దద్దాల



(కనిగిరి డిసెంబర్ 27 జనం రిపోర్టర్ ): భారతదేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు.ఆయన అకాల మరణం బాదాకరమన్నారు.శుక్రవారం కనిగిరి పామూరు బస్టాండ్ సెంటర్లో ఆయన చిత్ర పఠానికి పూమల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దద్దాల మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో ఉపాధిహామీ, ఆధార్, ఆర్థికసంస్కర్ణలనుతీసుక రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎంపిపి డి. ప్రకాశం, జడ్పిటీసి యం. కస్తూరిరెడ్డి, వైసీపీ నాయకులు వైయం ప్రసాద్ రెడ్డి, చింతల చెరువు సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ మండలాల వైసీపీ పార్టీ యంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు

## కరెంట్ చార్జీల బాదుడుపై వైయస్సార్సీపి పోరుబాట




మడకశిర డిసెంబర్ 27జనం రిపోర్టర్: శ్రీ సత్య సాయిజిల్లా మడకశిర పట్టణంలో వైకాపా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గం వైయస్సార్సీపి ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో మడకశిర పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయం నుండి భారీ ర్యాలీతో బయలుదేరి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు నిరసన కార్యక్రమం చేపట్టారు వైయస్ఆర్ సీపీ మండల కన్వీనర్లు, జడ్పిటిసి లు,ఎంపీపీలు కౌన్సిలర్లు, ముఖ్య నాయకులతో కలిసి విద్యుత్ అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో వైయస్సార్సీపి ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సామాన్య ప్రజల పైన కరెంట్ చార్జర్ చేయడం సరికాదు సూపర్ సిక్స్ హామీని నెరవేర్చకుండా ఎన్నికల ఇచ్చిన మాటను విస్మరించి, ప్రజల పైన దాదాపు 15 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం మోపిందని ఎన్నికల ముందుగా ఎటువంటి కరెంటు పెంచబోమని చెప్పిన కూటమి ప్రభుత్వం ఆరు నెలల కాలంలోనే ప్రజలపై ప్రభుత్వం భారం మోపిందని తక్షణమే ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్ కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోమాజీమంత్రి హెచ్ బి.నరసేగౌడ్,మాజీ ఎమ్మెల్యే వై టి ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి వై సి.గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి,రవిశేఖర్ రెడ్డి,రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ అధ్యక్షులు రంగేగౌడ్, ఆనందరంగారెడ్డి, అమరాపురం జడ్పిటిసి సారక్కనరసింహమూర్తి,ఎంపీపీ కవిత సత్యనారాయణ, సర్పంచ్లు, మందలపల్లి అశ్వత్, రాష్ట్ర ఎస్సి సెల్ కార్యవర్గ సభ్యులు హనుమంతరాయప్ప,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మంజునాథ్,మండల కన్వీనర్లు పుట్టకమప్ప,నరసింహారెడ్డి, స్టూడియో శ్రీనివాసులు త్రిలోకనాథ్,జె సిఎస్ కన్వీనర్లు,నాగేంద్ర,కె శివకుమార్, కల్లుమరి శ్రీరామప్ప,జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ రాజశేఖర్,అగలి ఈరన్న, గౌడనహళ్ళి,నరసింహ,వైకాపా ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## పౌష్టికాహారం పిల్లలకు సక్రమంగా పంపిణీ చేయాలి



నార్పల /డిసెంబర్ 27(జనం రిపోర్టర్): నార్పల ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసు నందు పుట్లూరు ఎల్లనూరు మండలాలకు సిడిపిఓ భారతి సెక్టార్ మీటింగులు నిర్వహించడం జరిగినది అంగన్వాడీ కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని ప్రీస్కూల్ పని వేళలు పాటించాలని మెనూ ప్రకారం ప్రీస్కూల్ పిల్లలకి భోజనం చేయాలని గర్భవతులకు బాలింతలకు ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు టి హెచ్ ఆర్ పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయాలని మొబైల్ యాప్ లో సక్రమంగా ఇన్ టైం కి చేయాలని పనిలో నిర్లక్ష్యం చేయకూడదని అంగన్వాడీ కార్యకర్తలకు వివరించడం జరిగినది ఈ సమావేశానికి పుట్లూరు సూపర్వైజర్ శాంతమ్మ ఎల్లనూరు సూపర్వైజర్ రాజామణి రెండు మండలాల అంగన్వాడి కార్యకర్తలు హాజరైనారు

### నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించిన

## ఔట్సోర్సింగ్ ఉద్యోగులు



అమరచింత వనపర్తి డిసెంబర్ 27 జనం రిపోర్టర్: రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ 104 ఉద్యోగస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని శుక్రవారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని డి ఎం ఆర్ ఎం ప్రభుత్వ ఆసుపత్రిలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు విధులు నిర్వహిస్తూ నిరసన వ్యక్తం చేశారు. 104 ఉద్యోగుల బకాయి వేతనాలు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డాక్టర్ రాజు డిమాండ్ చేశారు. అక్టోబర్ వరకు 6 మాసాలుగా వేతనాలు బకాయిలు ఉండడం వల్ల 104 ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వంతో అనేక సందర్భాలలో వినతి పత్రాలు సమర్పించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వము డిసెంబర్ 4వ తేదీన జీవో ఆర్టీ నెంబర్ 706 విడుదల చేస్తూ 12 కోట్ల 56 లక్షల రూపాయలు విడుదల చేసింది. కానీ నేటి వరకు 104 ఉద్యోగస్తులకు వేతనాలు చెల్లించలేదు. దీనివల్ల 104 ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయి. ఈరోజు రేపు అంటూ కాలయాపన చేస్తున్నారు కానీ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపడం లేదు. బకాయి జీతాలు చెల్లించాలని అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన సమస్య పరిష్కారం కాలేదు. ఈ పరిస్థితులలో రాష్ట్రవ్యాప్తంగా 104 ఉద్యోగులందరూ కూడా బకాయి వేతనాల కోసమే నిరసన కార్యక్రమాలు చేస్తున్నాము. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వెంటనే జీతాలు ఇప్పించాలని ఉద్యోగులు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేశారు. 104 ఉద్యోగులను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో ఉన్న కాలేజీలో ఇన్స్టిట్యూట్లోకి సర్దుబాటు చేస్తామని ప్రభుత్వం చెప్పింది. దానికి సంబంధించిన ఉత్తర్వులు కూడా నేటి వరకు అమలు కాలేదు. దీనివల్ల ఉద్యోగ భద్రత లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డిఎంఈ పరిధిలోని కాలేజీలో హాస్పిటల్స్ లో సొంత జిల్లాల పరిధిలోకి 104 ఉద్యోగులందరును బదిలీలు కూడా చేయాలని కోరుతున్నాము. ఈ సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి సహకరిస్తారని జిల్లా కలెక్టర్లు కోరారు.

### భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కోసం

## పాటుపడిన పార్టీ సిపిఐ



రేపల్లె /డిసెంబర్ 27(జనం రిపోర్టర్): దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని వీరోచిత పోరాటాలను నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదేనని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాం దూజనేయులు అన్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం రేపల్లె సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ శాఖ కార్యదర్శి చొక్కాకుల శివశంకర్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగాంజనేయులు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చిన పార్టీ సిపిఐ యేనన్నారు. దేశవ్యాప్తంగా కష్టజీవులు, శ్రామికుల పక్షాన పోరాడిందన్నారు. దున్నేవానికే భూమి కావాలని భూ పోరాటాలను నిర్వహించి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేసిన ఘనత సిపిఐకే దక్కిందని నాగాంజనేయులు తెలిపారు. పాలక ప్రభుత్వాలు అనుసహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై త్యాగాలతో కూడిన పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని నాగాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, ఎఐటియుసి నాయకులు ఎస్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు...

# ధనుర్ మాసం సందర్భంగా 13వ పాశురం



రేపల్లె డిసెంబర్ 27 జనం రిపోర్టర్: ధనుర్మాసం సందర్భంగా స్థానిక ఉ పూడి రోడ్డులో ఏం చేసివున్న శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలు ధనుర్మాస పూజలు తెల్లవారుజామునుండే జరుగుతున్నాయని ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు. భక్తులు తెల్లవారుజామునండి స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారని స్వాగతం తెలియజేశారు ఈ సందర్భంగా స్వామివారు శ్లోకం చెబుతూ

పుళ్ళిన్ వాయ్ కీణ్డానైప్పొల్లా వరక్కనై,
క్కిళ్ళిక్కళైన్దానై క్కీర్తిమై పాడిప్పోయ్,
ప్పిళ్ళైగ ళెల్లారుమ్ పావైక్క ళమ్బుక్కార్,
వెళ్ళియెళు న్దువియాళముఱజ్గిత్తు,
పుళ్ళుమ్ శిలుమ్బివ గాణ్ పోదరి క్కణ్ణినాయ్,
కుళ్ళక్కుళిరక్కుడైన్దు నీరాడాదే,
పళ్ళిక్కిడత్తియో పావాయ్ నీనన్నాళాల్,
కళ్ళమ్ తవిర్ న్దు కలన్దేలో రేమ్బావాయ్.

అనంతరం శ్లోకం యొక్క భావాన్ని తెలియజేస్తూ

కంసునిచే పంపబడిన బకాసురుని నోటిని చీల్చిన శ్రీకృష్ణుని యొక్కయు, దుష్టుడైన రావణుని పది తలలను గిల్లి పారవైచిన శ్రీరాముని యొక్కయు కల్యాణ గుణ సంకీర్తనం చేస్తూ శ్రీకృష్ణుని సంశ్లేషముననుభవింపగోరు గోపికలందరును సంకేతస్థలమునకెప్పుడో చేరిపోయిరి. నీవింకను లేవకున్నావు. తెల్లవారినదని సూచించుచు శుక్రుడుదయించెను బృహస్పతి అస్తమించెను. ఇవిగో! పక్షులన్నియు తమ ఆహారాన్వేషణ నిమిత్తం అరచుకొంటూ ఆకాశంలోకి ఎగిరిపోతున్నాయి' అని గోపికలు చెప్పగా నిద్రిస్తున్న గోపిక తన కనులు తెరి చూచింది, ఆమె నేత్ర సౌందర్యానికి ముగ్ధులై వికసించిన తామరపూవులందు వ్రాలిన తుమ్మెద వంటి కన్నులు గలదానా! ఇకనైనను లేచి రావమ్మా! నీ నేత్ర సౌందర్యానికి ముగ్ధుడై శ్రీకృష్ణస్వామి తానే నీవద్దకు వచ్చునని భ్రమించకు. శ్రీ కృష్ణ విరహతాపమును దీర్చుకొనుటకు యీ చల్లని నీటిలో అందరితో కలిసి స్నానమాడగా రావమ్మా! ఇంకను పరుండరాదు. మనము నోచే యీ వ్రతమునకు ఇది శుభ సమయము, మంచి కాలము. ఓ సుందరీ! నీ కపటమును వీడి మా గోష్ఠిలో కలిసి మహిమాన్వితమగు యీ వ్రతము సాంగోపాంగముగ పూర్తి చేయుటకు సహకరించుము. అన్నింటను శుభములే కలుగును' అని గోదాదేవాదులు ఎనిమిదవ గోపికను మేల్కొలుపుతున్నారు.

అవతారిక .. ఈ వ్రతంలో చేరటానికై ఏడుగురు గోపికలను మేల్కొలిపారు. ఇక ఎనిమిదవ గోపికను (యీ మాలికలో) మేల్కొలుపుతున్నారు. ఈమె నేత్ర సౌందర్య సౌభాగ్యం కల్గినది. తన నేత్ర సౌందర్యాన్ననుభవించటానికై శ్రీ కృష్ణుడే తన వద్దకు వస్తాడన్న పూర్తి విశ్వాసంతో వుండి ఉదాసీన వైఖరిననుసరిస్తున్న గోపిక. ఆ భావంతో నిద్రిస్తున్న యీమెను గోపికలందరూ గోదాదేవితో కలిసి మేల్కొలుపుతున్నారు. క్రిందటి (మాలికలో) ఎవరికిష్టమైన రీతిని శ్రీకృష్ణుని చేష్టలను, శ్రీరాముని గుణగణాలను కీర్తించారు. కాని ఊరివారు వ్రేపల్లెలో కృష్ణ కీర్తనమేగాని శ్రీరామ సంకీర్తనం కూడదన్నారు. శ్రీరాముడు గొప్పవాడైనప్పటికిని యిక్కడ మాత్రం కృష్ణ సంకీర్తనమే జరగాలన్నారు. శ్రీకృష్ణుడు మనకు ఆరాధ్య దైవం అన్నారు. పెద్దలు క్షీరసాగరంలో శయనించివున్న శ్రీమన్నారాయణుడు అవసరార్ధము అనేక అవతారాలనెత్తి లోకాలను రక్షించాడని, శ్రీరామకృష్ణులకు భేదము ఏమాత్రం లేదని చెప్పారు. నామ రూపాలు వేరైనా తత్త్వం ఒక్కటేనని వారు నిరూపణ చేశారు కూడా. అప్పుడు గోపికలందరూ తమ అజ్ఞానాన్ని తొలగించుకొని శ్రీరామకృష్ణుల నామ సంకీర్తనం చేశారు. నిద్రిస్తున్న గోపికలను మేల్కొలిపారు.

### జి డి సి సి బ్యాంక్ నూతన బ్రాంచ్

## ప్రారంభించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల. ..




పొన్నూరు డిసెంబర్ 26. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పెదకాకాని మండలంలో శుక్రవారం పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ తెనాలి బ్రాంచ్ ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ధూళిపాళ్ల మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించి బ్రాంచ్ అభివృద్ధికి సిబ్బంది కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

### చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణు




చొప్పదండి,జనం రిపోర్టర్, డిసెంబర్ 27: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే కాకుండా యావత్ భారతదేశానికి తీరని లోటని, ఇటువంటి గొప్ప వ్యక్తిని కోల్పోవడం చాలా దురదృష్టకరమని మండలధ్యక్షుడు ఇప్పటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, భారతదేశ మాజీ ప్రధాని పద్మ విభూషణ్ డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాప సూచకంగా చొప్పదండి పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమం లో చొప్పదండి పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్యగౌడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్, మార్కెట్ డైరెక్టర్స్ జక్కుల అనిల్, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, పత్తిపాక నరేష్ నాయకులు గుర్రం రమేష్ గౌడ్, నెరుమట్ల మల్లేశం, జాడి రాజు, మేడి శంబయ్య, పెద్ది శ్రీనివాస్, నల్లాల అఖిల్, యామ తిరుపతి, గుంటి స్వరూప, గర్శకుర్తి సునీత, కనుమల్ల రాజశేఖర్, జహంగీర్, కళ్యానపు శ్రీనివాస్,రజాక్, గంగాధర్, పల్లపు కుమార్,గంగారాం, సోమిడి శ్రీనివాస్, విద్యాసాగర్, గొల్లె సంపత్, బొడిగె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి మన్మోహన్ సింగ్ సేవలు ఎనలేనివి





పొన్నూరు డిసెంబర్ 27. జనం రిపోర్టర్: దేశానికి మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అందించిన సేవలు ఎనలేనివని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్కు శుక్రవారం ఆయా విభాగాల డీన్లు, అధిపతులు,అధ్యాపక సిబ్బంది విద్యార్థులు ఘన నివాళులు అర్పించారు. నివాళి కార్యక్రమానికి హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను మార్చేసి ఆర్థిక స్వేచ్ఛకు ఆద్యుడయ్యారని కొనియాడారు. దేశానికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడుగా, ఆర్బీఐ గవర్నర్గా, యూజీసీ చైర్మన్గా, ఆర్థిక మంత్రిగా, ప్రధాన మంత్రిగా దేశ పురోభివృద్ధికి వెలకట్టలేని సేవలందించి ఎనలేని ఖ్యాతిని గడించారని పేర్కొన్నారు. దేశంలో పేదరికాన్ని పారదోలేందుకు డాక్టర్ మన్మోహన్ సింగ్ అసమాన సేవలందించారని, ఆయన కలకాలం ప్రజల గుండెల్లో నిలిచిపోతారన్నారు. ఏ బాధ్యత నిర్వహించినా ప్రతి చోట తనదైన ముద్ర వేశారని గుర్తుచేశారు. ఆయన దార్శనికత ఎప్పటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ మృతితో దేశం ఒక గొప్ప నేతను కోల్పోయిందని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. నివాళి కార్యక్రమానికి హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ పార్టీలతో ప్రమేయం లేకుండా ఆయన నాయకత్వం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. ముఖ్యంగా ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, దేశ అభివృద్ధి, సంక్షేమం, సమ్మిళిత విధాన నిర్ణయాలు ఎప్పటికీ గౌరవింపబడతాయన్నారు. భారత ఆర్థిక సంస్కరణలకు ఆయన సేవలు మర్చిపోలేనివని, దేశానికి ఆయన సేవలు అమూల్యమన్నారు. మచ్చలేని రాజకీయ నేత, నిజాయితీకు నిలువెత్తు రూపం, దార్శనికత కలిగిన సంస్కరణవాది, ప్రపంచ నాయకుడిని దేశం కోల్పోయిందన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ దేశం దూరదృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడిని కోల్పోయిందన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఆర్థిక విధానాలే దేశంలో పేదరికాన్ని తగ్గించాయన్నారు. ఆయన నిబద్ధత, క్రమశిక్షణ, నిరాడంబరత అందరికీ ఆదర్శమన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాలండర్ ఆవిష్కరణ




చొప్పదండి, జనం రిపోర్టర్, డిసెంబర్ 27: చొప్పదండి పట్టణానికి చెందిన జీవిత బీమా ఏజెంట్ పూదరి అనిల్ గౌడ్ శుక్రవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....ప్రతి ఒక్కరూ తమ విధిగా జీవిత బీమాను కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్,నాయకులు ముద్దం తిరుపతి,గుర్రం రమేష్ గౌడ్, గంగరాజు జక్కుల అనిల్, యామ తిరుపతి పేరుమండ్ల రవీందర్ అనిల్ శ్రీనివాస్ ,స్వప్న ఈర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

### 108 కలశాలతో అయ్యప్పకు ప్రత్యేక అభిషేక పూజలు

### అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన వేంకటేశ్వర- మణికంఠ ఆలయం




చొప్పదండి, జనం రిపోర్టర్, డిసెంబర్ 27: చొప్పదండి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర-మణికంఠ ఆలయ 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని భాష్యం శ్రీనివాస్ గురుస్వామి, ఆలయ ప్రదాన అర్చకుడు పోలోజు చరణాచార్యుల ఆధ్వర్యంలో గురువారం రాత్రి అయ్యప్ప మహాపడి పూజ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఆలయంలో గణపతి, సుబ్రమణ్య, అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలకు ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేష్దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. భాష్యం శ్రీనివాస్ స్వామి అయ్యప్ప మాలధారణ ప్రత్యేకత, అయ్యప్ప జీవిత చరిత్రను వివరించి ఈ సందర్భంగా ఆయన పాడిన అభిషేకం పాటలతో పాటు అయ్యప్ప శరణుఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.108 కళశాలతో అయ్యప్ప స్వాములందరూ ఆ హరిహార పుత్రుడికి జలాభిషేకం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పదునె ట్టాంబడిపై 18 కలశాలకు వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేసి, మహాపడి ముట్టించడం జరిగింది. నూతనంగా ఏర్పాటు చేసిన అన్నదాన ట్రస్టు సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం అయ్యప్ప దీక్షాపరులకు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ పూజల్లో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మి - సాంబయ్య కౌన్సిలర్లు చేపూరి హేమ - సత్యనారాయణ, నలుమాచు జ్యోతి-రామకృష, ఆలయ గౌరవాధ్యక్షుడు గొల్లపల్లి శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, సభ్యులు ఎన్నం మునిందర్, దండె సత్యానందం, బొడిగె వెంకన్న, ఎలిగేటి రాములు, మునిగాల సుధాకర్, పోరండ్ల బాస్కర్ గురుస్వాములు కత్తి రమేష్, సింహాచలం హరికృష్ణ, దండె రవీందర్, బండారి వీరమల్లు, ఐట్ల మల్లేశం, పొన్నం రాజేశ్, మరిమడ్ల రాజు, బత్తిని ప్రశాంత్ భజన మండలి సభ్యులు దండె లింగన్న, దూస రాము, కటుకం మహేష్, చీకట్ల లచ్చయ్య, బ్రహ్మణపెల్లి నాగరాజు, పుసాల భూమేష్, సతీష్, పిల్లి సాయి, పిట్టల సురేష్, సత్యం, మల్లేశం, తాటిపెల్లి అభి, వడ్లకొండ శ్రీనివాస్, ఇప్పనపెల్లి రాజేశం తదితరులు ఉన్నారు.

## ఈ సారైనా కొ క్కిలి గడ్డకు పదవి దక్కేనా



బాపట్ల /డిసెంబర్ 27(జనం రిపోర్టర్): గత నాలుగు దశాబ్దాల పాటు జన సంఘ్ పరివారం, బిజెపి పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన బాపట్ల జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొక్కిలిగ డ్డ శ్రీనివాస రాజుకు మూడో విడత ప్రకటించే కార్పొరేషన్, నామినేషన్ పదవుల్లో స్థానం దక్కడం ఖాయంగా కనిపిస్తుంది.ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరీశ్వరిని కలిసి మత్స్య కార కార్పొరేషన్ చైర్మన్ పదవి తనకు వచ్చేలా సహకారం అందించాలని కోరారు.కూటమి ప్రభుత్వం ప్రకటించే నామినేటెడ్ పోస్టులు బీజేపీ వాటా కింద రావాల్సిన పదవుల్లో తనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె దృష్టికి తీసుకెళ్లారు.సానుకూలంగా స్పందించి రాష్ట్ర అధ్యక్షురాలు తగు హామీ ఇచ్చినట్లు కొక్కిలి గడ్డ తన సహచరులు వద్ద చెప్పుకున్నారు.రాష్ట్రంలో ని లక్షలాది మంది మత్స్య కారుల తరపున తన పేరు ప్రకటించే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు.రేపల్లె నుండి మోటుపల్లి రేవు వరకు విస్తరించి ఉన్న సముద్ర తీరంలో వందల కొద్దీ మత్స్యకార గ్రామాలున్నాయి. ఆ గ్రామాల్లో మత్స్యకారుల సంక్షేమం కోసం కొక్కి లి గడ్డ శ్రీనివాస్ రాజు ఎంతో కృషి చేశారు.ఇటీవల జరిగిన భారత వికసిత యాత్ర ద్వారా పలు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన చురుకుగా పాల్గొన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ,వారి వద్ద నుంచి అనే వినతులు అందుకున్నారు.అలా అందుకున్న వినతులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేశారు.అలాగే బీజేపీ పార్టీ బలోపేతం కోసం అవిరళ కృషి చేశారు.ఇప్పటికే రెండు మార్లు ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో తన పేరు లేకపోవడం వలన కొంత నిరాశకు గురయ్యారు.అయితే పార్టీ అధిష్ఠానం హామీ మేరకు మూడో విడు త ఇచ్చే నామినేటెడ్ పదవుల్లో తన పేరు ఖచ్చితంగా వస్తుందని విశ్వాసంతో ఉన్నారు.ఇప్పటికే తన వర్గ ప్రజల బాగోగుల కోసం రూట్ మ్యాప్ తయారు చేసుకొని సిద్ధంగా ఉన్నారు.ఉన్నత విద్యావంతుడు,అపార అనుభవజ్ఞుడు అయిన కొక్కిలిగ డ్డ శ్రీనివాస్ రాజుకు మత్స్య కార పదవి దక్కాలని ఆయా వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నారు.

## మేడిపల్లి సెంటర్ ఎఫ్సీఐ కార్నర్లలో నిరంతరం సిగ్నల్ లైట్స్ పనిచేసేలాగా, చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సిఐ కి, సిపిఎం వినతి పత్రం సమర్పణ.....




రామగుండం /డిసెంబర్ 27(జనం రిపోర్టర్): సిపిఎం పార్టీ ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఎం రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు ఎన్ బిక్షపతి లు నూతనంగా బదిలీపై వచ్చిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ సమస్యలపై వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అతి రద్దీగా ఉండే ఎఫ్ సి ఐ కార్నర్, మేడిపల్లి సెంటర్లలో ట్రాఫిక్ నియంత్రణ సిగ్నల్స్ సక్రమంగా పనిచేయకపోవడంతో అనేక ప్రమాదాలు జరిగి, అనేకమంది క్షతగాత్రులు కావడమో, మరణించడమో జరిగిందని, ఆదివారం సంత సందర్భంలో ప్రజలు రోడ్లపై రద్దీ అధికంగా ఉండడంతో పాటు సిగ్నల్స్ పనిచేయకపోవడం మూలంగా, వేగంగా వస్తున్న వాహనాల మూలంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉదయం పూట స్కూల్లకు వెళ్లే ద్విచక్ర వాహనాలు, ఆఫీసులకు,ఎన్టిపిసి డ్యూటీలలోకి పోయే ఉద్యోగుల, కార్మికుల కార్లు, ద్విచక్ర వాహనాలతో రద్దీ ఎక్కువ కావడం జరుగుతుంది. ఉదయం పూట ఎక్కువ ప్రమాదాలు జరిగిన పరిస్థితి ఈ సెంటర్లలో ఉన్నది. కావున సిగ్నల్ లైట్స్ ఉదయం 8 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఆటో సిస్టంలో వెలిగి ట్రాఫిక్ నియంత్రణ చేయాలని, వాహనాల వేగాన్ని అదుపు చేయడానికి ఎన్ టి పి సి గేట్ నెంబర్ 2 జంక్షన్, తెలంగాణ ప్రాజెక్టు జంక్షన్ లలో రాజీవ్ రహదారిపై బారికెట్లను ఏర్పాటు చేయాలని వారిని కోరడం జరిగింది. ఈ సమస్యలపై స్పందించిన సిఐ సత్వరమే తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని వారు హామీ ఇచ్చారు.

## "నూతన ప్రజాస్వామిక విప్లవం" విప్లవ సంస్థల విలీన ఐక్య ఉద్యమాల ద్వారానే సాధ్యం....

**కొల్లూరి మల్లేష్, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి...**



రామగుండం /డిసెంబర్ 27(జనం రిపోర్టర్): అంతర్గాం మండల కేంద్రము లో డిసెంబరు 28న. హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రెండు సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ, "విలీన సభ" గోడపోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కొల్లూరి మల్లేష్ మాట్లాడుతూ, 2013 లో వివిధ కారణాల రీత్యా విడిపోయిన న్యూడెమోక్రసీ పార్టీలు విలీనం అవ్వాలనుకోవడం శుభ పరిణామం అని, నేడు దేశంలో మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని, సామ్రాజ్యవాద కంపెనీలకు, కార్పోరేట్ సంస్థలకు యావత్ దేశ సంపదను కట్టబెడుతున్నదని, మతం పేరుతో చిచ్చు పెట్టి దేశ ప్రజల మధ్యన వైశ్యామ్యాలు సృష్టిస్తూ,నరహంతక పాలన కొనసాగిస్తున్నదని దుయ్యబట్టారు. ఇటువంటి పరిస్థితులలో దేశంలో ఉన్న అన్ని విప్లవ పార్టీలన్నీ ఏకం కావాలని కోరారు, ఇందులో భాగంగానే సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రెండు విప్లవ పార్టీలు కలిసి డిసెంబర్ 28న. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీనసభ ను జరుపుకుంటున్నాయని, ఈ యొక్క సభకు ప్రజలు, ప్రజాస్వామికవాదులు, పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు-కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య, పార్టీ డివిజన్ నాయకులు వేల్పుల సాంబన్న, పైడిపల్లి రమేష్, కట్కూరి వెంకటేష్, బి రమేష్, కే కేశవ్, కే రమేష్, అల్వాల లింగయ్య, భూక్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## అలుగు పారిన పాటూరు చెరువు

**కూటమి ప్రభుత్వంలో చెరువులకు జలకళ**

**జల హారతి ఇచ్చి పూజలు చేసిన తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి**



నందలూరు /డిసెంబర్ 27(జనం రిపోర్టర్): రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో చెరువులకు జలకళ లభించిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి అన్నారు. నందలూరు మండలంలోని పాటూరు గ్రామంలోని చెరువు అలుగు పొంగడంతో నీటి సంఘం అధ్యక్షులు శంకర్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు అలుగు వద్ద మేడా విజయ శేఖర్ రెడ్డి పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకతో చెరువులకు జలకళ ఉట్టిపడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎక్కడ కూడా త్రాగు, సాగునీటికి ఇబ్బందులు లేకుండా వేల కోట్లు రూపాయలు ఖర్చు చేసి చెరువులకు సాగునీరు అందించాలన్న సంకల్పం నేడు రాష్ట్రవ్యాప్తంగా నెరవేరింది అన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా చెరువులకు నీరు వదలడంతో వారు పంటలు వేసుకునే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఐదేళ్లలో చెరువుల అభివృద్ధికి వైకాపా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. చెరువులు నిండడం ద్వారా అటు సాగునీరు, త్రాగునీటికి ఇబ్బందులు ఉండవన్నారు. భూగర్భ జలాలు పెరగడంతో పొలాలన్నీ పచ్చని పైర్లుగా నిండిపోతాయని, ఇది కూటమి ప్రభుత్వం యొక్క ఆకాంక్షగా ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పూర్తిగా నిండడంతో ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాటూరు నీటి సంఘం అధ్యక్షులు లవిడి శివశంకర్ రాజు,నాగిరెడ్డి పల్లె సర్పంచ్ జంబు సూర్యనారాయణ, మాజీ నీటి సంఘం అధ్యక్షులు తోట శ్రీనివాసులు,మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ శంకర్, భువనబోయిన లక్ష్మీ నరసయ్య మరియు సుబ్బారెడ్డి,బాబు, సుబ్రహ్మణ్యం, పి.శ్రీను , వై. మణ్యం, అక్బర్ సాహెబ్,పాటూరు ఉప సర్పంచ్ సి.జయమ్మ ,చెన్నకేశవులు మరియు మహిళలు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.



## భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరం... -కాంగ్రెస్ నాయకుడు పీక అరుణ్....



రామగుండం/డిసెంబర్ 27(జనం రిపోర్టర్): భారతదేశ మాజీ ప్రధానమంత్రి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మన్మోహన్ సింగ్ గారి మరణం దిగ్భ్రాంతి కలిగించింది. రాజకీయంలో క్రియాశీలకమైన పాత్ర పోషించిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారు లేకపోవడం భారతదేశానికి తీరనిలోటు అని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పీక అరుణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంకీర్ణ ప్రభుత్వాన్ని ఎటువంటి సమస్య లేకుండా నడిపిన సమర్థ నాయకుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులోనూ కీలక పాత్ర పోషించి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేసిన మహానుభావుడాయన అని పేర్కొన్నారు. విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి వచ్చాయని అన్నారు. నేడు భౌతికంగా మన్మోహన్ సింగ్ మనకి దూరమైన... ఆయన ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ కార్యకర్తలందరం పునరంకితమవుతాం అవుతామని అన్నారు.

## సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ యతీంద్రకుమార్ (వై.కె) వర్గంలో ఎస్వీ ముఠా చేరిక

### న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె విశ్వనాథ్.....



రామగుండం/డిసెంబర్ 27(జనం రిపోర్టర్): శుక్రవారం 8 ఇంక్లైన్ కాలనీలో సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో.. డిసెంబర్ 28న. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగే సదస్సు పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె విశ్వనాథ్ హాజరై మాట్లాడుతూ, 2013లో ఆంధ్ర మెజారిటీ రివిజనిస్టు కమిటీ నుండి 60 శాతం డెలిగేషను, మైనారిటీ సెక్షన్కు 40 శాతం డెలిగేషన్. యివ్వాలని చేసిన మైనారిటీ కేంద్రకమిటీ సభ్యులు చేసిన ప్రతిపాదనను మెజారిటీ కేంద్ర కమిటీ (సీసీ) తిరస్కరించింది. కేంద్ర మహాసభలో అందరూ ఐక్యంగా పాల్గొనాలని కేంద్రకమిటీ తీర్మానించింది. ఈ తీర్మానాన్ని ఆంధ్ర మెజారిటీ రివిజనిస్టు కమిటీ, మెజారిటీ కేంద్రకమిటీ అమలు చేయలేదు. పార్టీ చీలికకు పూనుకున్నది. అటు తర్వాతనే కామ్రేడ్ చంద్రం, టాన్యా 2014 సెప్టెంబరులో ప్రత్యేక మహాసభ జరిగింది 2004. నిబంధనావళిని ఏకగ్రీవంగా ఆమోదించుకున్నది. రాజకీయ తీర్మానాన్ని, రాజకీయ ఉద్యమ నిర్మాణ సమీక్షను ఏకగ్రీవంగా ఆమోదించుకున్నది. 2024 మార్చి మొదటి వారంలో పార్టీ నుండి బహిష్కరించబడిన బ్రహ్మయ్య మరణించాడు. దీనిని సాకుగా తీసుకుని ఏ రోజూ కమిటీలలో చర్చ జరపకుండానే జనరల్ సెక్రెటరీ అక్రమంగా ఆస్తులు సంపాదించుకుంటున్నాడని, తప్పుడు ఆరోపణలతో సాధినేని వెంకటేశ్వరరావు (ఎస్వీ), చిట్టిపాటి వెంకటేశ్వర్లు ముఠా పార్టీనుండి విడిపోయారు. కేంద్రకమిటీ మెజారిటీని కాదని ముఠాగా వెళ్లిపోయారు. తమకే మెజారిటీ సభ్యత్వాలు, పార్టీ సభ్యుల మద్దతు ఉన్నట్లు అబద్ధపు ప్రచారాలు చేసుకున్నారు. పార్టీ కేంద్రకమిటీకి చెందిన ఆఫీసును తమవేనని కబ్జాలోకి తీసుకున్నారు. ఎస్వీ ముఠా ఎన్ని ప్రచారాలు చేసుకుంటున్నప్పటికీ వారిది కేవలం ఒక ముఠా మాత్రమే. దీనికి సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ చంద్రన్న నాయకత్వంలో వున్న పార్టీ నుండి ఎస్వీ ముఠా చీలినట్లు కాదు. ఇది కేవలం ఒక ముఠాగా బయటకు వెళ్ళడం మాత్రమే. ఈ ముఠా నిన్నటి దాకా. 2014 కార్యక్రమానికి, పంథాకూ, 2022 మహాసభ రాజకీయ తీర్మాణానికీ, నాలుగు పార్టీల ఐక్యతా తీర్మాణానికి గుడ్బై చెప్పింది. 2013-14 లో వైకె వర్గం అంగీకరించిన పంథా, కార్యక్రమాలకు నేడు తిలోదకాలు యిచ్చింది. తిలోదకాలు ఇచ్చిన వైకె వర్గంలో ఎస్వీ ముఠా నేడు చేరిపోతున్నది. ఆ విధంగా వైకె వర్గం ఎస్వీ ముఠాలు రెండూ ఒక పార్టీగా ఏర్పడుతున్నట్లు చెప్పుకుంటున్నాయి. చంద్రపుల్లారెడ్డి (సి.పి.) రూపొందించిన ప్రతిఘటనా పంథాకూ, గోదావరిలోయ ప్రతిఘటనోద్యమానికి చేస్తున్న పంథాకూ, కార్యక్రమానికీ వ్యతిరేకంగా వీరిరువురి 'ఐక్యత' జరుగుతున్నది. అందువల్ల ఇది రెండు న్యూడెమోక్రసీల ఐక్యతకాదని గుర్తించి, తిరస్కరించాల్సిందిగా న్యూడెమోక్రసీ సంస్థలకు చెందిన పార్టీ శ్రేణులకు, ప్రజలకు, సానుభూతిపరులకు సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ పిలుపునిస్తున్నది. కొత్తగూడెంలో జరిగే సదస్సుకు ముఖ్య వ్యక్తిగా న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ అశోక్ ఘాయల్, రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ, బి భాస్కర్ ,కే విశ్వనాథ్, మొగిలి, ప్రతాపరెడ్డి ,పి.వరదయ్య పాల్గొని ప్రసంగిస్తారు. ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయగలరని పిలుపునిస్తున్నాం, ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎల్.బీమయ్య ,న్యూడెమోక్రసీ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి దాముక లచ్చన్న, జి .శ్రీనివాస్ ,శ్రీహరి, వీ.నిర్మల, బుచ్చమ్మ, రాజేందర్ బాదే.లక్ష్మి, రాజ్ కుమార్ హరీష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నాకు ప్రాణహాని ఉంది. అశోక్ పాటిల్..



పొన్నూరు డిసెంబర్ 27. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం 5వ వార్డుకు చెందిన షేక్ వహీదుల్లా, షేక్ మౌలాలి, కోటేశ్వరి వలన తనకు ప్రాణహాని ఉందని కేశినేని రాణి అలియాస్ (గాయత్రి పాటిల్) భర్త హైదరాబాద్ నివాసి కేసినేని అశోక్ కుమార్ అలియాస్ (అశోక్ పాటిల్) శుక్రవారం ఐదో వార్డు తన నివాసం వద్ద మీడియా సమావేశంలో ఆరోపించారు. నా భార్య కేసినేని రాణి మరణానికి కారణమైన వారు ఏ క్షణమైనా తనకు ప్రాణహాని తలపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మీడియా ముందు వెల్లడించారు. గతంలో జరిగిన పరిణామాలను ఆయన మీడియా కు వివరించారు. కేశినేని రాణి కి తనకి 2006లో పెద్దలు బంధుమిత్రుల సమక్షంలో వివాహం జరిగిందని వివాహం అనంతరం భార్య రాణి హైదరాబాదు నుండి పొన్నూరుకు వచ్చి పోతుందని తెలిపారు. గత కొంతకాలంగా నా భార్యకు తీవ్రమైన జబ్బు చేయడంతో గుంటూరులోని రాఘవేంద్ర నిలయంలో ఒక అపార్ట్మెంట్ ఫ్లాటును అమ్మి తన అకౌంట్లో వేసుకుందని తెలిపారు. కొంతకాలానికి నా భార్య ఫోన్ స్విచ్ ఆఫ్ అవ్వటం వలన అనుమానంతో పొన్నూరు డఫ్ పేట వచ్చి నా భార్య గురించి విచారించగా షేక్ వాహీదుల్లా, షేక్ మౌలాలి, కోటేశ్వరి ముగ్గురు కలిసి నిడుబ్రోలు గోతాల స్వామి ఆశ్రమం లో చేర్పించినట్లు తెలిసింది. నిడుబ్రోలు గోతాల ఆశ్రమానికి వెళ్లి విచారించగా ఆమె కోమాలో ఉన్నప్పుడు వేలిముద్రలు తీసుకొని ఆస్తి సంబంధించిన నకిలీ వీలునామా పత్రాలు సృష్టించటంతో పాటు తన భార్య పేరు మీద ఉన్న రూ .8లక్షల రూపాయలను బ్యాంకు అకౌంట్ నుండి అక్రమంగా ట్రాన్స్ఫర్ చేసుకోవడం జరిగిందని తెలిసింది. నేను 4-8-2022లో పొన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని తెలిపారు. మోసం చేసిన వ్యక్తులు కోర్టు ద్వారా స్టే ఆర్డర్ తీసుకున్నారని వెల్లడించారు. 16-12-224న ముద్దాయిగా ఉన్న షేక్ వాహిదుల్లా గుంటూరు ఎస్పీ కార్యాలయం ముందు మీడియాతో నాపై ,నా భార్యపై అనుచిత వ్యాఖ్యలు చేశాడని కోర్టు పరిధిలో ఉన్న విషయాలను బహిరంగంగా మీడియా ముందు వెల్లడించడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. నకిలీ వీలునామ దస్తాలు సృష్టించడమే కాకుండా ఆస్తిని అక్రమంగా కాజేయాలని తనను అడ్డు తొలగించాలని పన్నాగంతో వారు ఉన్నారని నాకు ప్రాణ రక్షణ కావాలని గుంటూరు ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు కేశినేని అశోక్ పాటిల్ మీడియాకు వెల్లడించారు.

### జనం న్యూస్ కు స్పందన....

## వెలుగుతున్న వీధిలైట్లు

### స్పందించిన అధికారులు




నార్పల / డిసెంబర్ 26 ( జనం రిపోర్టర్): మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల కూడళ్ళలో, వీధిలైట్లు వెలగకపోవడం గమనార్హం. జనం కథనం ప్రకారం అది చూసిన వెంటనే, ఆఫీసర్లు మెయిన్ రోడ్ లైట్లు మరమ్మత్తు చేయించారు, వీధిలైట్లు వెలగకపోవడం వంటి సమస్యను తక్షణమే చర్య తీసుకున్నారు సంబంధిత అధికారులు పట్టించుకోకుండా ఉండటం గమనార్హం. తదితర వీధులలో ఉన్న వీధిలైట్లు వెలగడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు లేదు. ఇదే ,అదునుగా భావించి నార్పల లో వరుస చోరీలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన పడుతుండేవారు ఇప్పటికైనా మండల ప్రజలు, ఉన్న వీధిలైట్ల వెలగడంతో, ప్రజలు సంతోషిస్తున్నారు వీధిలైట్లు తొందరగా వేయించారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

## తగ్గిన పులుల మరణాలు

### గత ఏడాది మరణాలు 182.. ఈ ఏడాది 122 మరణాలు

న్యూఢిల్లీ: దేశంలో గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది పులుల మరణాలు గణనీయంగా తగ్గాయని నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (ఎన్టీసీఏ) వెల్లడించింది. పులుల సంరక్షణ చర్యలు పటిష్టం చేయడం, వణ్యప్రాణి చట్టాల కఠిన అమలు, అభయారణ్యాలలో వేటగాళ్ల కట్టడి చర్యల ఫలితంగా మరణాల సంఖ్య తగ్గుముఖం పట్టిందని పేర్కొంది. గత ఏడాదిలో మొత్తం మరణాల సంఖ్య 182గా ఉండగా, ఈ ఏడాది కేవలం 122 మరణాలే సంభవించినట్లు తెలిపింది. ఈ ఏడాది సంభవించిన మరణాల్లో అధికంగా మధ్యప్రదేశ్లో 44, తర్వాతి స్థానంలో మహారాష్ట్రలో 21 పులుల మరణాలు సంభవించాయి. తెలంగాణలో ఈ ఏడాది జనవరిలో కవ్వాల్ రిజర్వ్ ప్రాంతంలో రెండు పులులు మృతి చెందినట్లు నివేదిక పేర్కొంది. దేశ వ్యాప్తంగా 2012 నుంచి 2024 డిసెంబర్ 25 వరకు దేశ వ్యాప్తంగా మొత్తంగా 1,366 పులులు మరణించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో 2020లో 106, 2021లో 127, 2022లో 122, 2023లో 182 పులులు మరణించాయి. అత్యధికంగా మధ్యప్రదేశ్లో 355, మహారాష్ట్రంలో 261, కర్ణాటకలో 179 పులులు మరణించగా, ఆంధ్రప్రదేశ్లో 14, తెలంగాణలో 11 మరణాలు సంభవించాయి. వణ్యప్రాణి సంరక్షణ ప్రాంతాల పరిధిలో జరిగిన మరణాలు 50శాతం వరకు ఉండగా, వెలుపల జరిగిన మరణాలు 42 శాతంగా ఉండగా, మరో 8 శాతం వేటగాళ్ల నుంచి స్వాధీనం చేసుకున్న సందర్భాలున్నాయి. ఆహారం, నీటి కోసం తమ భూభాగాలను విడిచిపెట్టి బయటికి రావడం, ఆహారం కోసం పులుల మధ్య ఘర్షణలు జరగడం, ఇతర జంతువులతోనే వేటకై పోటీ ఉండటంతో మరణాలు జరుగుతునట్లు నివేదిక తెలిపింది. అయితే గత ఏడాది ప్రాజెక్ట్ టైగర్లో బాగంగా గ్రీన్ కవర్ పెంచడం, బఫర్ జోన్లలో నిర్మాణాల కట్టడి, అటవీ భూముల బదలాయింపుల నిలుపుదల, వేటగాళ్లపై నిరంతర నిఘా, రాత్రి వేళల్లో సఫారీల నిలుపుదల, టైగర్ రిజర్వ్లో నిర్మాణ కార్యకలాపాల కట్టడి వంటి చర్యలతో పులుల మరణాలు తగ్గాయని అంచనా వేసింది.ు

## కజకిస్తాన్ విమాన ప్రమాదం..రష్యా కీలక ప్రకటన



మాస్కో:కజకిస్తాన్లో జరిగిన విమానప్రమాదానికి తామే కారణమని జరుగుతున్న ఊహాజనిత ప్రచారాన్ని రష్యా ఖండించింది. విమాన ప్రమాదంపై ఊహాగానాలు ఆపాలని కోరింది. ఈ మేరకు రష్యా ప్రభుత్వ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మీడియాతో మాట్లాడారు. ప్రమాదంపై విచారణ పూర్తయ్యేదాకా ప్రమాదానికి గల కారణాలపై ఊహాగానాలు ప్రచారం చేయడం సరికాదని హితవు పలికారు. అజర్బైజాన్ ఎయిర్లైన్స్కు చెందిన విమానం కుప్పకూలడానికి రష్యా ఎయిర్డిఫెన్స్ వ్యవస్థే కారణమన అజర్బైజాన్ మీడియాలో కథనాలు ప్రచురితమవడంపై రష్యా స్పందించింది. బుధవారం(డిసెంబర్ 25) అజర్బైజాన్లోని బాకు నుంచి బయలుదేరిన విమానాన్ని పొగమంచు కారణంగా తొలుత కజకిస్తాన్లోని అక్తౌకు మళ్లించారు. ఇక్కడే విమానం కుప్పకూలింది. ప్రమాదానికి ముందు విమానం కాస్పియన్ సముద్రంపై కాసేపు ఎగిరింది. ప్రమాద సమయంలో విమానంలో ఉన్న 67 మందిలో 29 మంది మాత్రమే ప్రాణాలతో బతికి బయటపడ్డారు.

## జనం రిపోర్టర్

### సంపాదకీయం

## ఆప్ పథకాలపై బిజెపి కన్నెర్ర (విశ్లేషణ)

వచ్చే ఏడాది మొదట్లోనే ఢిల్లీ శాసనసభకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆమ్ఆద్మీ పార్టీ, బిజెపి వడివడిగా పావులు కదుపుతున్నాయి. అయితే పట్టణ మధ్యతరగతి అవసరాలను గుర్తించి వారిని సంతృప్తి పర్చడంలో కేజ్రీవాల్ ఎప్పుడూ ముందుంటారు. ఇది ఢిల్లీ మోడల్ పరిపాలన అని చాటుతుంటారు. ఇదే బాణీతో రెండేళ్ల క్రితం పంజాబ్లో ఆమ్ఆద్మీ పార్టీ (ఆప్) అఖండ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటర్లను అమితంగా ఆకర్షించే రెండు పథకాలను తయారు చేశారు. ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన పథకం ఒకటి, వృద్ధులకు ఉచితంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యచికిత్స అందించే సంజీవన్ యోజన పథకం మరొకటి. ఇది బిజెపికి కంటగింపుగా మారుతోంది. మరి ఎవరు వెనుక నుండి నాటకం ఆడిస్తున్నారో బయటపడడం లేదు కానీ బుధవారం ఒక వార్తాపత్రికలో ఢిల్లీ అధికారులే ఈ పథకాల గురించి తమ వద్ద ఎలాంటి సమాచారం లేదని, వాటిని అధికారికంగా విశ్వసించలేమని వ్యాఖ్యానిస్తూ ఒక ప్రకటన వెలువడింది. దీనికి ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ ఆ ప్రకటన తప్పుడు ప్రకటన అని సంబంధిత అధికారులపై చర్య తీసుకుంటామని హెచ్చరించారు. దీనిని బట్టి ఆప్ పార్టీని దెబ్బ తీయడానికి కేంద్రం లోని కొన్నిశక్తులు పని చేస్తున్నాయని తెలుస్తోంది. కేంద్రానికి తాబేదారుగా ఢిల్లీ గవర్నర్ పనిచేస్తున్న ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. ఆయన ఒత్తిడితోనే అధికారులు తప్పుడు ప్రకటనలు ఇచ్చారన్న అపోహలు వస్తున్నాయి. ఏదేమైనా ప్రజాకర్షక పథకాల అమలులో కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ఆద్మీ ప్రభుత్వానికి మంచి గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్యోజన పథకం కింద మహిళలకు నెలనెలా రూ. 2100 వరకు ఆర్థిక సహాయం అందిస్తామని, అలాగే వృద్ధులకు ఉచితంగా ఆరోగ్యభద్రత కల్పిస్తామని ప్రచారం చేస్తూ ఆమ్ఆద్మీ పార్టీ నేత కేజ్రీవాల్, ముఖ్యమంత్రి అతిశీ లబ్ధిదారుల పేర్ల జాబితా తయారు చేయడం బుధవారం ప్రారంభించారు. బుధవారం మధ్యాహ్నం ఈస్ట్ కిద్వాయి నగర్లో ఈ పథకాల లబ్ధిదారుల రిజిస్ట్రేషన్లు చేపట్టారు. అయితే ఈ విధంగా పేర్లు రిజిస్ట్రేషన్ చేస్తుండటం కేవలం కంటితుడుపే తప్ప మరేంకాదని బిజెపి ఎద్దేవా చేస్తోంది. గౌరవభృతి మంజూరు చేసే ఫారాలను నింపుతున్నది అధికారులు కాదని, ఆప్ నాయకులని బిజెపి విమర్శిస్తోంది. అయితే ఓటర్ల జాబితాలో పేర్లు ఉంటేనే వెంటనే వారి పేర్లను రిజిస్టర్ చేసి పథకాల ప్రయోజనాలు పొందేలా పసుపు రంగు కార్డులు మహిళలకు అందిస్తున్నామని కేజ్రీవాల్ చెప్పారు. బుధవారం నుంచి మహిళా సమ్మాన్ యోజన, సంజీవని యోజన పథకాలకు సంబంధించి ఢిల్లీ మొత్తం మీద రిజిస్ట్రేషన్ ప్రారంభించినట్టు తెలిపారు. ఈ విధంగా తన నియోజకవర్గం (న్యూఢిల్లీ) నుంచి ఈ డ్రైవ్ మొదలు పెట్టామన్నారు. మహిళలు తమకోసం ప్రత్యేకించిన పసుపు రంగు రిజిస్ట్రేషన్ కార్డు భద్రంగా దాచుకోవాలన్నారు. ఢిల్లీ ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య సాగుతున్న ఆధిపత్య పోరు సంక్షేమ పథకాల అమలుపై ప్రభావం చూపిస్తుందా? అన్నప్రశ్నకు పథకాలకు నిధుల విషయంలో ఎలాంటి ఆందోళన అక్కరలేదన్నారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలవుతున్నట్టే ఈ రెండు పథకాలు అమలవుతాయని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. మహిళలకు తప్పకుండా ప్రతినెలా రూ. 2100 అందుతుందని భరోసా ఇచ్చారు. దీనికి బడ్జెట్ ఎక్కడ నుంచి వస్తుంది అని ఆందోళన అక్కరలేదని, అది నా బాధ్యతని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈ రెండు పథకాలు ప్రారంభించడం విప్లవాత్మకమైన చర్యగా ఆప్ చెబుతోంది.అయితే బిజెపి మాత్రం ఈ పథకాల అమలుపై అనేక ప్రశ్నలు వేస్తోంది ఎలాంటి నోటిఫికేషన్ లేదా బడ్జెట్ కేటాయింపు లేకుండా ఏ విధంగా ఈ పథకాలను అమలు చేస్తారని ఢిల్లీ బిజెపి చీఫ్ సచ్దేవ ప్రశ్నిస్తున్నారు. పంజాబ్లోని ఆప్ ప్రభుత్వం 2022 నుంచి ఎలాంటి పథకాలను అమలు చేయలేనప్పుడు ఇక్కడి ఆప్ ప్రభుత్వం ఏ విధంగా అమలు చేయగలుగుతుందని విమర్శిస్తున్నారు. సంజీవని యోజన పథకం పేరుతో వృద్ధ జనాభాను కేజ్రీవాల్ మోసగిస్తున్నారని ఢిల్లీ బిజెపి అధికార ప్రతినిధి ప్రవీణ్ శంకర్ కపూర్ ధ్వజమెత్తారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో వృద్ధులకు వైద్య చికిత్స అన్నముసుగులో ప్రైవేట్ ఆస్పత్రులకు కిక్బాక్ స్కీమ్ను అమలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఇదిలా ఉండగా కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో బుధవారం ఢిల్లీ బిజెపి నేత పర్వేష్ వర్మ మహిళా ఓటర్లకు రూ. 1100 చొప్పున పంచుతూ రెడ్హ్యాండెడ్గా దొరికినట్టు ఆమ్ఆద్మీ పార్టీ ఆరోపించింది. పర్వేష్ వర్మను తమ సిఎం అభ్యర్థిగా ప్రకటించనున్నట్టు కొందరు తనతో చెప్పారని, అలాంటి వ్యక్తిని సిఎంగా ఢిల్లీ ప్రజలు అంగీకరిస్తారా అని కేజ్రీవాల్ ప్రశించారు.ఈ ఆరోపణలను పర్వేష్ వర్మ తోసిపుచ్చారు. తన తండ్రి దివంగత సాహిబ్ సింగ్ వర్మ (ఢిల్లీ మాజీ సిఎం) ఏర్పాటు చేసిన ఎన్జిఒ రాష్ట్రీయ స్వాభిమాన్ తరపున డబ్బులు అందజేసినట్టు వివరణ ఇచ్చుకున్నారు. కేజ్రీవాల్ 11 ఏళ్లపాలనలో మహిళల ఆవేదనను తాను చూశానని, అందుకే నెలవారీ మహిళలకు రూ. 1100 వంతున ఇవ్వాలని తాను నిర్ణయించుకున్నట్టు చెప్పారు. కేజ్రీవాల్ తరహాలో తాను మద్యం పంపిణీ చేయలేదు కదా అని విమర్శించారు. అయితే ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ఇప్పటినుంచి ఓటర్లకు బిజెపి నగదు పంపిణీ చేయడం ప్రారంభించిందని ఆప్ వర్గాల నుంచి విమర్శలు వస్తున్నాయి.

## ఆయన నాయకత్వం దేశ గమనాన్నే మార్చేసింది



**అమరావతి,:** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపారు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. ఈ మేరకు ఎక్స్ (ట్విటర్) వేదికగా " గొప్ప రాజనీతిజ్ఞుడు, దురదృష్టి గల ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ మృతికి భారతదేశం మొత్తం సంతాపం తెలుపుతోంది. ఆయన నాయకత్వం దేశ గమనాన్నే మార్చేసింది. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్న. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నా" అని ట్వీట్ చేశారు పవన్ కళ్యాణ్. ఇక మన్మోహన్ సింగ్ (92) గురువారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. వయసు రిత్యా తలెత్తిన అనారోగ్య సమస్యల కారణంగా ఆయన తుది శ్వాస విడిచారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంచనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. ఇక ఆయన భౌతికకాయానికి నేడు ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ రోడ్డులోని ఆయన నివాసంలో ప్రజలు సంతాపాన్ని తెలియజేస్తున్నారు. డిసెంబర్ 28వ తేదీ ఉదయం 8 గంటలకు ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తరలించి, ఉదయం 8:30 గంటలకు ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు నివాళులు అర్పించేందుకు ఏర్పాట్లు చేస్తారు. ఇక రేపు ఉదయం 9:30 గంటలకు మన్మోహన్ సింగ్ అంతిమయాత్ర ప్రారంభం కానుంది.

## మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి సీఎం చంద్రబాబు నివాళి



**అమరావతి,:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు కింజారపు రామ్మోహన్ నాయుడు, టిడిపి ఎంపీలు కేశినేని చిన్ని, బైరెడ్డి శబరి కూడా మన్మోహన్ సింగ్ కి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం ఓ గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని అన్నారు. ఆయన మరణం బాధాకరమని.. ఆయన దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారని కొనియాడారు. మన్మోహన్ తన సుదీర్ఘ ప్రస్థానంలో అనేక ఉన్నత పదవులు చేపట్టారని, ఆయా పదవులను సమర్థవంతంగా నిర్వహించారని కీర్తించారు. దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని కొనియాడారు చంద్రబాబు. అంతేకాదు ఉపాధి హామీ, ఆధార్, విద్యా హక్కుకు చట్టం తీసుకువచ్చారని వెల్లడించారు. ఇక మన్మోహన్ సింగ్ (92) గురువారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. వైయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంచనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. శనివారం రోజున ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కే.సి వేణుగోపాల్ వెల్లడించారు.

## బాబు ష్యూరిటీ - బాదుడు గ్యారెంటీ: మాజీమంత్రి రోజా



**అమరావతి,:** ఏపీలో కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే రద్దు చేయాలంటూ వైసిపి శుక్రవారం రోజు రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఉచిత విద్యుత్ పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలపై అదనపు భారాన్ని మోపుతుందని వైసిపి ఆరోపించింది. వైసిపి పార్టీ పిలుపుమేరకు ఆ పార్టీకి చెందిన కీలక నేతలు నేడు ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో నగరి నియోజకవర్గం పుత్తూరులో మాజీ మంత్రి రోజా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలపై భారం మోపుతూ అంత ఖర్చు పెట్టి స్పెషల్ ఫ్లైట్ లో తిరిగే హక్కు మీకు ఎవరిచ్చారని విమర్శించారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు రోజా. గత ఏడు నెలల్లోనే చంద్రబాబు లక్ష కోట్ల అప్పు చేశారని ఆరోపించారు. కేవలం 6 నెలల్లోనే 15, 500 కోట్ల విద్యుత్ చార్జీలను కూటమి ప్రభుత్వం పెంచి ప్రజలపై భారం వేసిందన్నారు. విద్యుత్ చార్జీలు పెంచుతుంటే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారు..? అని ప్రశ్నించారు. చంద్రబాబు హామీలకు ష్యూరిటీ లేదు.. ఆయన మాటలకి గ్యారెంటీ లేదని ఎద్దేవా చేశారు. కరెంట్ చార్జీలు, రిజిస్ట్రేషన్ చార్జీలు, ఇసుక రేట్లు ఇలా అన్నీ పెంచేశారని దుయ్యబట్టారు.

## చంద్రబాబు ప్రజలను మోసం చేశారు



**అమరావతి,:** ఏపీలో కరెంట్ చార్జీల పెంపునకు నిరసనగా వైసీపీ నేతలు ఆందోళన బాటపట్టారు. వెంటనే కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలని ఆ పార్టీకి చెందిన కీలక నేతలు రోడ్డెక్కి ఆందోలన చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నిరసనలు కొనసాగుతున్నాయి. మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ పిలుపుమేరకు ఆ పార్టీ శ్రేణులు నిరసనలు చేపడుతున్నాయి. ఈ క్రమంలోనే పెంచిన కరెంట్ చార్జీలను తక్షణమే తగ్గించాలని వైసీపీ నేతలు డిమాండ్ చేయగా.. చంద్రబాబు మాయమాటలతో ప్రజలను మోసం చేశారని ఎంపీ మిథున్ రెడ్డి దుయ్యబట్టారు. బాబు ష్యూరిటీ బాదుడు గ్యారెంటీ అని మాజీ మంత్రి రోజా ఎద్దేవా చేశారు. గ్యారెంటీలు అంటూ చంద్రబాబు అబద్దాలు చెప్పేవారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు.

## టెట్ హాల్ టికెట్లు విడుదల




**హైదరాబాద్, :** టీచర్ ఎలిజిబిలిటీ టెస్టు హాల్ టికెట్లు విడుదలయ్యాయి. దానికి సంబంధించిన అధికారిక వెబ్‌సైట్లో అందుబాటులోకి తెచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. టెట్ పరీక్ష రాసేందుకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు జర్నల్ నంబర్, డేట్ ఆఫ్ బర్త్ ఎంటర్ చేసి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని నిర్వాహకులు పేర్కన్నారు. 2025 జనవరి 2 నుంచి 20 వరకు ఉపాధ్యాయ అర్హత పరీక్షలను నిర్వహిస్తారని తెలుస్తోంది. సాంకేతిక సమస్య వలన జనవరి 11వ తేదీన ఉదయం సెషన్, 20న ఉదయం, మధ్యాహ్నం సెషన్లకు హాజరయ్యే అభ్యర్థుల హాట్ టెకెట్లు రేపు (శనివారం) అందుబాటులోకి వస్తాయని విద్యాశాఖ వెల్లడించింది.

# ఇక రూపాయి పోటు..



### అధిక ధరలకు ఆజ్యం
### కరెన్సీ రికార్డ్ పతనంతో ప్రజలపై భారాలు
### ఎలక్ట్రానిక్, వాహన ఉత్పత్తులు మరింత ప్రియం
### విదేశీ విద్యా, ప్రయాణం కష్టమే
### చమురు మంటే..
### ఐదేండ్లలో రూపీ 20 శాతం పతనం

విశ్వగురుగా చెప్పుకొంటున్న ప్రధాని నరేంద్ర మోడీ హయంలో ప్రపంచ మార్కెట్‌లో రూపాయి విలువ రికార్డ్ పతనాన్ని చవి చూస్తోంది. చరిత్రలో ఇది వరకూ ఎప్పుడూ లేని విధంగా రూపీ క్షీణించడంతో పేద, సామాన్య, ధనిక భారతీయులందరిపై ప్రత్యక్షంగా.. పరోక్షంగా తీవ్ర ప్రభావం చూపనుంది. మంగళవారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 9 పైసలు క్షీణించి 85.20 కనిష్ట స్థాయికి దిగజారింది. వరుస పతనంతో రూపాయి చరిత్రలోనే అత్యంత పేలవ ప్రదర్శనను కనబర్చుతోంది. గడిచిన ఐదేండ్లలో ఈ కరెన్సీ 20 శాతం పైగా పడిపోయింది. భవిష్యత్తు రోజుల్లో ఇది మరింత క్షీణించొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత ఆర్థిక విధానాలతో దేశంలో ఇప్పటికే అధిక ధరలు బెంబేలెత్తిస్తున్న తరుణంలో కరెన్సీ క్షీణత ద్రవ్యోల్బణానికి మరింత ఆజ్యం పోయనుందని హెచ్చరిస్తున్నారు. హెచ్చు ధరలతో ప్రజల ఆదాయం పడిపోనుంది. వస్తువులకు డిమాండ్ తగ్గనుంది.. అంతిమంగా ఇది తీవ్ర ఆర్థిక సంక్షోభానికి దారి తీయనుంది.

బిజినెస్ డెస్క్- డిసెంబర్ నెల ముగుస్తుండటంతో దేశీయ మార్కెట్‌లోని దిగుమతిదారులపై చెల్లింపుల ఒత్తిడి ఉంటుందని దీంతో డాలర్లకు డిమాండ్ పెరిగి రూపాయి విలువను మరింత బలహీనపరుస్తుందని ఫారెక్స్ ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు. జనవరిలో అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టనున్నారు. దీంతో మళ్లీ సుంకాల యుద్ధం మొదలవుతుందన్న అంచనాలు గట్టిగానే వినపడుతున్నాయి. ఫలితంగా ముందు జాగ్రత్తగా డాలర్ల కొనుగోళ్ల కోసం భారతీయ దిగుమతిదారులు ఎగబడిపోతున్నారు. దేశీయ మార్కెట్ల నుంచి ఆగని విదేశీ మదుపరుల పెట్టుబడుల ఉపసంహరణలు రూపాయి పరిస్థితుల్ని మరింత దిగజార్చుతున్నాయి. ట్రంప్ గెలుపొందినప్పటి నుంచి డాలర్‌కు డిమాండ్ పెరగడంతో గడిచిన మూడు నెలల్లోనే ఆర్‌బిఐ వద్ద విదేశీ మారకం నిల్వలు 50 బిలియన్ డాలర్లు తరిగిపోయాయి. దేశీయ కరెన్సీ వరుస పతనం వల్ల ముఖ్యంగా దిగుమతి ఉత్పత్తులు భారంగా మారనున్నాయి. విదేశీ విద్యా, అంతర్జాతీయ ప్రయాణాలు. వాహనాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, చమురు, బంగారం, వంటనూనెలు, పప్పు దినుసులు తదితరాల ధరలు మరింత పెరుగుతాయి. విదేశాల్లో చదువుకునే భారతీయ విద్యార్థులు విద్యా, వీసాలు, వసతి కోసం భారీగా చెల్లించాల్సి వస్తుంది. అదానీ కోసం కేంద్రం భారీగా బొగ్గు దిగుమతులకు అనుమతిస్తోన్న విషయం తెలిసిందే. ఈ రంగానికి అధికంగా చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ఆ బొగ్గుతో ఉత్పత్తి చేసిన విద్యుత్ భారం కానుంది. దేశం మొత్తం చమురు వినియోగంలో 85 శాతం దిగుమతుల నుంచి సమకూర్చుకుంటున్నదే.. చమురు దిగుమతులపై భారీగా చెల్లింపులు జరుగుతున్నాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు మరింత పెరగనున్నాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ బలహీనంగా ఉండటంతో ఇప్పటికే వాణిజ్య లోటు అమాంతం పెరుగుతోంది. ఈ పరిణామాలు భారత్‌లో అధిక ధరలకు ఆజ్యం పోయనున్నాయి. ఈ క్రమంలో ద్రవ్యోల్బణం మరింత ఎగిసిపడనుంది.

### వడ్డీ రేట్లు పెరగొచ్చు..

హెచ్చు ద్రవ్యోల్బణ కట్టడికి ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచాల్సి రావొచ్చు. ఇప్పటికే హెచ్చు వడ్డీ రేట్లతో అన్ని రకాల రుణాలు ప్రియమయ్యాయి. రూపాయి దెబ్బతో ధరలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున రాబోయే ఆర్‌బిఐ ఎంపీసీ సమీక్షాల్లో వడ్డీ రేట్లు పెంచడానికి మెండుగా అవకాశాలున్నాయి. అదే జరిగితే అన్ని రకాల రుణాలు మరింత భారం కానున్నాయి. ప్రస్తుత వాయిదా చెల్లింపుల (ఇఎంఐ) విలువ పెరగనుంది. దీంతో గృహ, వాహన అమ్మకాలపై ఒత్తిడి పెరగనుంది. అధిక ధరలు, హెచ్చు వడ్డీ రేట్లు ప్రజల కొనుగోలు శక్తిని హరించనున్నాయి. దీంతో వస్తు డిమాండ్‌పై ప్రతికూల ప్రభావం పడనుంది.

### ఐదేండ్లలో 100కు పడొచ్చు..

ప్రపంచ మార్కెట్‌లో రూపాయి విలువ మరింత పడిపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. గడిచిన ఐదేండ్లలో 20 శాతం క్షీణించగా.. వచ్చే ఐదేండ్లలోనూ ఇదే స్థాయిలో పతనం కావొచ్చని పలు రిపోర్టులు చెబుతోన్నాయి. 2030 నాటికి అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 100కు పడిపోవచ్చని దిక్వింట్ ఓ కథనంలో వెల్లడించింది. 2019లో డాలర్‌తో రూపాయి విలువ 70గా ఉంది. గడిచిన ఐదేండ్లలో మోడీ 2.0 హయంలో 20 శాతం పతనమై 85కు దిగజారింది. మోడీ 3.0 నేతృత్వంలోని 2029 డిసెంబర్ నాటికి 100కు దిగువకు పతనం కావొచ్చని అంచనా. 2025 డిసెంబర్ నాటికి 87-88 మధ్య ఉండొచ్చని.. 2027 నాటికి రూ.95కు క్షీణించొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2029 నాటికి మూడో సారి మోడీ ప్రభుత్వ పదవీ కాలం పూర్తి కానుంది.

### విదేశీ అప్పు చెల్లింపులు భారమే..

భారత్‌లోకి వచ్చి.. పోయే విదేశీ కరెన్సీ ఆదారంగా లెక్కించే కరెంట్ ఖాతా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారీ లోటును ఎదుర్కోవచ్చని స్వయంగా కేంద్ర ఆర్థిక శాఖ అంచనా వేసింది. డాలర్ విలువ పెరగడం.. రూపాయి అమాంతం బక్కచిక్కడంతో ప్రపంచ దేశాల నుంచి భారత్ తీసుకున్న అప్పులపై అధిక వడ్డీలు చెల్లించాల్సి ఉంటుంది. దిగుమతులు, అప్పులు, వడ్డీలకు చేసే విదేశీ చెల్లింపులతో భారత మారకం నిల్వలు వేగంగా కరిగిపోనున్నాయి. ఈ పరిణామాలకు తోడు హెచ్చు ద్రవ్యోల్బణం రూపాయిని, దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువను మరింత పటిష్టం చేస్తామని.. ఎట్టిపరిస్థితుల్లోనూ పడనివ్వమని 2013 ఎన్నికల ప్రచార సమయంలో నరేంద్ర మోడీ చేసిన ప్రచార అర్భాటానికి.. వాస్తవ పరిస్థితులు అత్యంత భిన్నంగా ఉన్నాయి. మోడీ అధికారంలోకి రాకముందు డాలర్‌తో రూపాయి విలువ 60 దిగువన ఉంది. రానున్న రోజుల్లోనూ రూపాయి విలువ పతనాన్ని మోడీ ఆపలేరోమోనని ఇటీవలి పలు పరిణామాలు రుజువు చేస్తున్నాయి.

# అమ్మాయిలూ 'గేమ్'ఛేంజర్లే






'గేమ్ అమ్మాయిలది కాదు, అబ్బాయిలదీ కాదు. స్వామి నాది' అని ఓ యాడ్‌లో అన్నట్టు సాధించాలనే పట్టుదల ఉండాలే కానీ ఆటకు లింగభేదం లేదు. ఇదే మన క్రీడాకారిణిలు మరోసారి రుజువు చేశారు. తాజాగా తొలి మహిళల అండర్-19 ఆసియాకప్ క్రికెట్ టోర్నీలో మన అమ్మాయిలు అదరగొట్టి టైటిల్ సాధించారు. దేశం గర్వించేలా చేశారు. ఫైనల్లో 41 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించారు. 'అమ్మాయిలు సత్తా చాటేనా' అనే అనుమానాలను పటాపంచలు చేస్తూ మన మహిళా క్రికెట్ టీమ్ రికార్డులు బద్దలు కొట్టింది. ఈ టీంలో తెలంగాణ బిడ్డ గొంగడి త్రిష 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలవడం మనకు మరింత గర్వకారణం. ఒక్క క్రికెట్‌లోనే కాదు అన్ని రకాల క్రీడల్లోనూ మన అమ్మాయిలు ఎప్పటికప్పుడు ఇండియా పరువు నిల బెడుతూనే ఉన్నారు. అంతర్జాతీయ పోటీల్లో దేశం పెట్టు కుంటున్న ఆశల భారాన్ని మహిళా క్రీడాకారులు మోస్తూనే ఉన్నారు. క్రికెట్, దానికి మించి రెజ్లింగ్, హాకీ, ఫుట్‌బాల్‌తో, బాక్సింగ్‌తో పాటు షూటింగ్, ఆర్చరీ, బ్యాడ్మింటన్, జిమ్నాస్టిక్స్, ట్రాక్ అండ్ ఫీల్డ్ ఇలా ఏ విభాగంలో చూసినా ప్రస్తుతం పురుషులతో సమానంగా లేదా అంతకంటే ఎక్కువ మంది క్రీడాకారిణులు ఉన్నారు. గతంలో జరిగిన రియో ఒలింపిక్స్‌లో, టోక్యో ఒలింపిక్స్‌తో పాటు అనేక పోటీల్లో తమ శక్తిమేరకు మెరుగైన ప్రతిభ కనబరిచారు. ఇలా ఎన్ని పతకాలు సాధించినా మన పురుషాధిక్య సమాజంలో క్రీడలను కెరీర్‌గా ఎంచుకోవాలంటే అమ్మాయి లకు ఆటంకాలు ఎదురవుతూనే ఉన్నాయి. సంస్కృతి, సాంప్రదాయం పేరిట అవరోధాలు సృష్టిస్తూనే ఉన్నారు. దేశానికి పతకాల వర్షం కురిపిస్తున్న రెజ్లర్‌లపై లైంగిక దాడులకు పాల్పడిన బ్రిజ్‌భూషణ్ వంటి నేరస్తులను కాపాడుకునేందుకు తీవ్రంగా కృషి చేసిన చరిత్ర మన కాషాయ పాలకుది. ఇలాంటి ఎన్నో అడ్డంకులను ఎదిరించి అమ్మాయిలు కొందరు క్రీడా ప్రపంచంలోకి అడుగుపెట్టినా, సరైన సదుపాయాలు ఉండటం లేదు. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అయినా పురుషుల కంటే తామేమీ తక్కువ కాదంటున్నారు మన క్రీడా కారిణులు. రెండు దశాబ్దాల ఫలితాలను పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతోంది. ఇరవైయేండ్ల కిందట సిడ్నీ వేదికగా జరిగిన ఒలింపిక్స్‌కు భారత్ 72 మంది క్రీడాకారులను పంపింది. అప్పుడే కరణం మల్లేశ్వరికి వెయిట్ లిఫ్టింగ్‌లో కాంస్య పతకం వచ్చింది. ఆ ఒలింపిక్స్‌లో భారత్ సాధించింది ఆ ఒక్క పతకమే. ఇక రియో వేదికగా జరిగిన ఒలింపిక్స్‌కు 15 విభాగాలకు చెందిన 117 మంది క్రీడాకారులు వెళ్లారు. అందులో 54 మంది మహిళలు ఉన్నారు. అప్పుడు కూడా రెండు పతకాలు మాత్రమే వచ్చాయి. అవీ మహిళలు సాధించినవే. బ్యాడ్మింటన్‌లో పీవీ సింధు రజతం, రెజ్లింగ్‌లో సాక్షి మాలిక్ కాంస్యం. అప్పటి నుండి నేటి 'ఖేలో ఇండియా' వరకు మహిళలు వివిధ క్రీడల్లో, అనేక విభాగాల్లో పతకాలు సాధిస్తూనే ఉన్నారు. ఇక నిరు పేద కుటుంబంలో పుట్టిన మేరికోమ్ పక్కింటి వారు పెట్టిన మాంసం తిని బాక్సింగ్‌లో రాణించి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టింది. లింగ సమానత్వం అత్యంత తక్కువగా ఉన్న హర్యానా లాంటి రాష్ట్రాల నుండి కూడా కొందరు ప్రముఖ మహిళా క్రీడాకారిణులు దేశానికి వన్నె తెస్తున్నారు. వారిలో గీతా ఫోగట్, బబితా ఫోగట్, వినేష్‌లు రెజ్లింగ్‌లో అంతర్జాతీయ పతకాలు సాధించారు. ఇటీవల ముంబయి, హైదరాబాద్ వంటి నగరాల నుంచి అనేక మంది మహిళా క్రీడాకారిణులు వెలుగులోకి వచ్చారు. పాఠశాల, జిల్లా స్థాయిలో పోటీలకు దిగుతున్నారు. అవకాశం వస్తే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ పాల్గొంటున్నారు. అయితే అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేందుకు ఆర్థిక భారం అమ్మాయిలను వెంటాడుతోంది. క్రీడా రంగానికి ప్రభుత్వం కేటాయిస్తున్న బడ్జెట్ కూడా నామమాత్రంగానే ఉంటోంది. ప్రభుత్వాలు కూడా పతకాలు సాధించిన క్రీడాకారులకే అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాయి. నైపుణ్యం ఉన్న వారిని ముందే గుర్తించి, తగిన శిక్షణ ఇవ్వడంలో మన ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవు తున్నాయనేది అందరూ అంగీకరించే వాస్తవం. దీని వల్ల పేద, గ్రామీణ క్రీడాకారిణులు నైపుణ్యం ఉన్నప్పటికీ కింది స్థాయిలోనే ఆగిపోతున్నారు. ఇక పూర్తిగా భద్రత కరువైన నేటి సమాజంలో ఆడపిల్లలను బయటకు పంపించాలంటే తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. క్రీడల్లో అమ్మాయిల వెనకబాటుకు ఇది కూడా ఓ కారణం. అలాగే మెరుగైన శిక్షణ, పోషకాహారం వంటి కారణాలతో ఇప్పటికీ దేశంలో క్రీడలు పట్టణ ప్రాంతాలకే పరిమితం అవుతున్నాయి. కొన్ని చిన్న గ్రామాల్లో అయితే ఆటలపై అవగాహన ఉండడం లేదు. ఇక పోటీల గురించి ఎలా తెలుస్తుంది? కనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాఠశాల స్థాయి నుండే అమ్మాయిలను క్రీడల్లో ప్రోత్సహించాల్సిన బాధ్యత తమదే అని ప్రభుత్వాలు గుర్తించాలి. ముఖ్యంగా గ్రామ స్థాయిలో క్రీడలకు మౌలిక సదుపాయాలు మెరుగుపడితే క్రీడాకారిణులు మరింత మంది ముందుకొచ్చే అవకాశం ఉంటుంది.

# చైనాను కవ్విస్తున్న అమెరికా!



డోనాల్డ్ ట్రంప్ అధ్యక్ష పదవీ బాధ్యతలు స్వీకరించేందుకు గడువు జనవరి 20వ తేదీ దగ్గర పడుతున్న కొద్దీ అమెరికా ప్రభుత్వం చైనాను రెచ్చగొట్టేందుకు పూనుకుంది. ఒక వైపు పశ్చిమాసియాలో ఎమెన్ మీద దాడులకు దిగుతూ అవసరమైతే ఇరాన్ సంగతి చూస్తామంటూ అమెరికా, ఇజ్రాయెల్ బెదిరింపులకు పాల్పడుతున్నాయి. మరోవైపు చైనాతో గిల్లికజ్జాలకు అమెరికా దిగింది. చైనా మిలిటరీ గురించి అతిశయోక్తులతో నివేదికలను రూపొందించి ఆ సాకుతో తిరుగుబాటు రాష్ట్రమైన తైవాన్‌కు మరిన్ని ఆయుధాలను అందించేందుకు పూనుకుంది. స్వంత చట్టం మేరకు తైవాన్‌లో ఇంధనం నింపుకొనే పేరుతో యుద్ధ విమానాల రాకపోకలకు రంగం సిద్ధం చేస్తున్నది. పక్కనే జపాన్, దక్షిణ కొరియాలో దాని సైనిక స్థావరాలు ఉండగా తైవాన్‌కు రావాలని చూడటం చైనా సహనాన్ని పరీక్షించటం తప్ప మరొకటి కాదు. ఈ పూర్వరంగంలోనే సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతలను కాపాడుకొనే తమ సత్తాను ఎవరూ తక్కువగా అంచనా వేయవద్దని చైనా బుధవారం నాడు హెచ్చరించింది. శాంతియుతంగా విలీనం కావాల్సిన తైవాన్ ప్రాంతాన్ని బెదిరింపులతో సంప్రదింపులకు వచ్చే విధంగా చైనా మిలిటరీని తీర్చిదిద్దుతున్నదని అమెరికా రక్షణశాఖ పెంటగన్ 2024నివేదికలో ఆరోపించింది. దాన్ని సాకుగా చూపి తైవాన్‌కు మరిన్ని ఆయుధాలు అందచేసేందుకు వేసిన ఎత్తుగడ ఇది. అమెరికా జాతీయ రక్షణ అధికార చట్టం ప్రకారం 2025 సంవత్సరంలో తైవాన్‌కు ఆయుధాలు అందించేందుకు గాను పెంటగన్ నివేదికలో చైనా ముప్పు అంటూ ప్రతికూల సమాచారాన్ని చొప్పించారని, తమ అంతర్గత వ్యవహారాల్లో మూడవ పక్ష జోక్యాన్ని సహించేది లేదని చైనా ప్రభుత్వంలోని తైవాన్ వ్యవహారాల శాఖ కార్యాలయం ప్రకటించింది. ప్రపంచంలో చైనా ఒకే ఒక్కటి ఉంది. తైవాన్ దానిలో భాగం. ఒకే చైనా అన్న అవగాహనను అంగీకరించిన అమెరికా ఆమేరకు తమతో కలసి గతంలో విడుదల చేసిన మూడు ప్రకటనలకు కట్టుబడి ఉండాలని చైనా డిమాండు. అమెరికా చర్యలు దాన్ని ఉల్లంఘించేవిగా ఉన్నాయి. తైవాన్ స్వాతంత్ర్యం గురించి తప్పుడు సంకేతాలు పంపవద్దు, తైవాన్‌లో అధికారంలో ఉన్న పార్టీ అమెరికా అండచూసుకొని రెచ్చిపోతే తగిన ఫలితం అనుభవించాల్సి ఉంటుందని, విలీన చారిత్రక క్రమాన్ని ఆపలేరని కూడా చైనా హెచ్చరించింది. మిలిటరీని చూపి చైనీయులు బెదిరిస్తున్నారని దానికి ప్రతిగా తైవాన్‌తో కుదుర్చుకున్న రవాణా సేవల ఒప్పందం మేరకు అమెరికా మిలిటరీ విమానాలకు ఇంధనాన్ని తైవాన్‌లో నింపాలని కొందరు అమెరికన్ మిలిటరీ అధికారులు ప్రభుత్వాన్ని కోరారు. అంటే అవసరం లేకపోయినా ఆ సాకుతో తైవాన్‌కు యుద్ధ విమానాల రాకపోకలను నిర్వహించాలని చెప్పటమే. అమెరికా నివేదికల్లో రాసుకున్నదాని ప్రకారం 2022, 23 సంవత్సరాలలో పదిహేను వందల చైనా మిలిటరీ విమానాలు తైవాన్ ప్రాంత గగనతలంలో తిరిగాయట! అదే విధంగా అమెరికా కూడా తైవాన్ స్వాతంత్ర్యం కోరుతున్నవారికి భరోసాగా విమానాలను నడపాలని బహిరంగంగా కోరుతున్నారు. అలా గనక చేస్తే దాన్ని తమ దేశ మిలిటరీ, అంతర్గత వ్యవహారాల్లో జోక్యంగా పరిగణిస్తామని చైనా స్పష్టం చేసింది. కమ్యూనిస్టుల నాయకత్వంలో 1949లో ఏర్పడిన జన చైనా పాలనలో తైవాన్ ఎన్నడూ లేదని కొందరు తప్పుదారి పట్టించే వాదనలు చేస్తున్నారు. 1945లోనే చైనా భద్రతా మండలి శాశ్వత సభ్యదేశంగా ఉంది. కమ్యూనిస్టుల తిరుగుబాటు సమయంలో తైవాన్‌లో తిష్టవేసిన చైనా ప్రభుత్వానికే 1970దశకం వరకు ఐరాసలో గుర్తింపు కొనసాగించారు. తరువాత కమ్యూనిస్టు చైనాను అసలైన ప్రతినిధిగా పరిగణించి తైవాన్ కూడా దానిలో అంతర్భాగమే అని ఐరాస గుర్తించింది. అప్పటివరకు ప్రధాన భూభాగంతో సంబంధాలు లేవు గనుక పరస్పరం విశ్వాసం కల్పించి విలీన ప్రక్రియ జరపాలని నిర్ణయించారు. అయితే ఇన్ని దశాబ్దాలు గడచినా అలాంటి పరిస్థితి ఇంకా రాలేదంటూనే, మరోవైపు స్వతంత్ర తైవాన్ కోరుకొనే శక్తులను అమెరికా ఎగదోస్తున్నది. ఆయుధాలు ఇచ్చి తిరుగుబాటుకు సన్నద్ధం చేస్తున్నది. ఆ చర్యలను ఎప్పటికప్పుడు చైనా ఖండిస్తున్నది, శాంతియుతంగా విలీనానికి అనేక ప్రతిపాదనలు చేసింది. బ్రిటన్ పోర్చుగీసు కౌలు గడువు తీరిన తరువాత చైనాలో అంతర్భాగాలుగా మారిన హాంకాంగ్, మకావు దీవుల్లో మాదిరి తైవాన్‌లో కూడా 2049వరకు ఒకే దేశం రెండు వ్యవస్థలు ఉనికిలో ఉంటాయని చైనా చెబుతున్నది. శృతిమించి వేర్పాటుకు ప్రయత్నిస్తే అవసరమైతే బలప్రయోగం చేయాల్సి ఉంటుందని కూడా స్పష్టం చేసింది. తైవాన్ సమస్యను అమెరికా తెగేదాకా లాగేందుకు చూస్తున్నది.

